విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 09-07-2025 | సంపుటి : 11 | సంచిక : 160 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు

## సీఎం చంద్రబాబు

శ్రీశైలం, జులై 08: రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. మంగళవారం శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో నీటి వినియోగదారులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సం

**టీడీపీ హయాంలోనే..** సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు.

**అదే లక్ష్యం..** తెలుగు రాష్ట్రాలు బాగుండాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

**బనకచర్ల వరకు నీరు వస్తే..** ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి



ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు.

**ఏపీని విధ్వంసం వైపు నుంచి..** ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

**మరో 75 అన్నా క్యాంటీన్లు..** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు.

**15 నుంచి మహిళలకు..** ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ

### సాంకేతిక విప్లవంలో ఇదో గేమ్ ఛేంజర్

### బిజినెస్ పార్కులో లోకేశ్ రోడ్ షో



బెంగుళూరు,జూలై 8: మరో ఆరు నెలల్లో సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ కేపబిలిటీ-సెంటర్లపై పెట్టుబడులు పెట్టాలని కోరారు. దేశంలో పేరెన్నికగన్న దిగ్గజ జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేశ్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అన్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతిలో మరో ఆరు నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. మరోవైపు విశాఖ మహానగరం ఐటీ హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు..

## పవన్, లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.



మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ (మంగళవారం) ఏపీ సచివాలయంలో మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు పవన్ కల్యాణ్.ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని చెప్పారు. ప్రసన్న వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు ఉంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడూ వైసీపీ నేతలు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నిండు శాసనసభలో కూడా అదేవిధంగా మాట్లాడటంతో వైసీపీ నేతలకి ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారని గుర్తుచేశారు. అయినప్పటికీ నోటి దురుసు ఇంకా వదల్లేకపోతున్నారని ధ్వజమెత్తారు.

# కీలకమైన ఖనిజాలను ఆయుధాలుగా వాడుకోవద్దు..

## బ్రిక్స్ ప్రసంగంలో మోదీ



రియో డి జనీరో: అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో కీలకమైన ఖనిజాలను ఏ దేశం స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోకుండా, ఇతరులపై ఆయుధాలుగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకునేందుకు సభ్యదేశాలు కలిసికట్టుగా కృషిచేయాలని బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని పిలుపునిచ్చారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా అధిపత్యం పెరుగుతుండటాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష స్థానంలో భారత్ మానవతా విధానాలకు కీలక ప్రాధాన్యమిస్తుందని మోదీ చెప్పారు. బ్రిక్స్‌ను.. బిల్డింగ్ రీసీలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కొవాపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ అనే కొత్త రూపంలో పునర్నిర్వచించేందుకు తాము కృషి చేస్తామని చెప్పారు. జి-20 చైర్మన్‌షిప్ తీసుకున్నప్పుడు ఏవిధంగా ఎజెండాలో గ్లోబల్ సౌత్ అంశాలకు ప్రాధాన్యతనిచ్చామో బ్రిక్స్ సదస్సులోనూ దానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రజలే కేంద్ర బిందువుగా మానవతా విధానాలకు తొలి ప్రాధాన్యమిస్తామని చెప్పారు.కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై మోదీ మాట్లాడుతూ, మానవతా విలువలు, సామర్థ్యాల పెంపునకు ఇదొక సాధనంగా ఇండియా నమ్ముతుందన్నారు. 'ఏఐ ఫర్ ఆల్' అనే మంత్రంతో ముందుకు వెళ్తున్నామని, అనేక రంగాల్లో ఏఐని సమర్థవంతంగా భారత్ ఉపయోగించుకుంటోందని చెప్పారు.

# ఎపి బ్రాండ్‌ను దెబ్బతీసేలా కుట్రలు


### పెట్టుబడులను అడ్డుకునేందుకు కుయుక్తులు

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల

అమరావతి,జూలై8 :వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి భయంకర కుట్రలకు తెరలేపు తున్నారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారని పయ్యావుల ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదన్న పయ్యావుల.. ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు.. ఉదయ్‌భాస్కర్ అనే వ్యక్తితో 200 మెయిల్స్ పెట్టించారని మంత్రి పయ్యావుల చెప్పారు. ఆ తర్వాత లేళ్ల అప్పిరెడ్డిని తెరపైకి తీసుకొచ్చారని.. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని పయ్యావుల అన్నారు. మేం పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నామని మంత్రి పయ్యావుల అన్నారు.

# మినీ జెట్టి మంజూరు చేయమని కేంద్రమంత్రికి వినతి

శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం నియోజకవర్గ రూరల్ మండలం పెద్ద గనగలవానిపేట వద్ద మినీ జెట్టి నిర్మాణానికి, ఫిష్ లాండింగ్ సెంటర్ మంజూరు చేయమని కేంద్ర మత్స్య శాఖ మంత్రి లాలన్ సింగ్ కు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ వినతి పత్రం అందించారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో



కలిసి వినత పత్రం అందజేయడం జరిగిందని శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూశ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని మత్స్యకారి గ్రామాలకు ఈ మినీ జెట్టి వల్ల ఎంతో ఉపయోగం కలుగుతుందని చేపల నిల్వలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ సదుపాయాలు లేకే మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఈ విషయం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు, జట్టి నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి సానుకూలంగా ఉన్నారని, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ తో ఈ విషయం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లగలిగామని పెద్ద గనగలవానిపేట మినీ జట్టి నిర్మాణం త్వరలో జరుగుతుందని ఆశాభావంతో ఉన్నామని శంకర్ తెలిపారు

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

### అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం

### కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే

### అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు

### కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు

### మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ




మహబూబాబాద్,జూలై8:బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.

# సంపాదకీయం

బుధవారం 09-07-2025

## బీజేపీ టార్గెట్ సౌత్

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సన్నద్ధమవుతున్నది. పార్టీ జాతీయ అధ్యక్షుని ఎన్నికకు ఇంకా సమ యం పట్టవచ్చు. ఆ ఎన్నికలో జరుగుతున్న జాప్యం అటుంచితే, ఇటీవలే ఆరు రాష్ట్రాలకు పార్టీ కొత్త అధ్యక్షులను నియమించింది. కనుక ఎన్నికల ప్రక్రియలో భాగంగా జేపీ నడ్డా వారసుని ఎంపిక కొద్ది వారా ల్లో ము గియవచ్చు. నిజానికి పొడిగించిన ఆయన పదవీకాలం కూడా ముగిసి నెలలైంది.పార్టీ నియమావళి ప్రకారం  దేశంలోని సగం రాష్ట్రా ల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తయితే గానీ, జాతీయ అధ్యక్షుని ఎన్నికకు మార్గం సుగమం కాదు. ఇప్పుడు ఆరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించుకోవడంతో ఇక జాతీయ అధ్యక్షుని ఎన్నిక ఒక్కటే మిగిలివుంది.  రాష్ట్రాల చీఫ్‌లు నాయకులను ఎంపిక చేయడంలో వారికి సం స్థాగతంగా ఉన్న అనుభవాన్ని అధిష్ఠానం పరిగణలోకి తీసుకున్నట్టు స్పష్టమైంది.నడ్డాకు వారసుణ్ణి ఎంపిక చేయడంలో పార్టీకి, ఆర్ఎస్ఎస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడమే ఆలస్యానికి కారణమనే ఊహాగానాలు వినిపించాయి. సంఘ్ పరివార్‌తో ఏకాభిప్రాయం కుదిరిన వెంటనే జాతీయ కమల దళపతి పేరు ప్రకటించే అవకాశం ఉంది. బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు కొద్ది నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. కీలకమైన ఈ రాష్ట్రాల్లో బీజేపీకి విజయం అందించడం పార్టీ కొత్త అధ్యక్షుడికి సవాల్ కానున్నదిదక్షిణాన తమిళనాడు, తెలంగాణపై దృష్టి నిలిపిన బీజేపీ తన వ్యూ హాల అస్త్రాలను ఇప్పటికే బయటకు తీసింది. తమిళనాడులో అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకున్న బీజేపీ, కొత్త పార్టీతో ముందుకెళ్తున్న తమిళ పాపులర్ నటుడు విజయ్‌పై కన్నేసింది. అయితే, బీజేపీతోగానీ, డీఎంకేతో గానీ తమిళ వెట్రి కళగం (టీవీకే) పొత్తుపెట్టుకునే ప్రసక్తే లేదని, వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో తనే ముఖ్యమంత్రి అభ్యర్థినని విజయ్ ప్రకటించుకున్నారు.పార్టీ కార్యనిర్వాహక కమిటీ ఈమేరకు తీర్మానం కూడా ఆమోదించింది. ఈ పరిస్థితుల్లో అధికార డీఎంకేను ఎదుర్కోవడంలో అన్నా డీఎంకేతో కలిసి బీజేపీ ఎలాంటి వ్యూహం అనుసరిస్తుం దనేది చూడాలి. మరోవైపు, బలవంతంగానే అన్నా డీఎంకేను బీజేపీ పొ త్తుకు ఒప్పించిందన్న ఊహాగానాల మధ్య, ఇదీ నిజమేనన్న తీరులో పళనిస్వామి మాటలు వినిపిస్తున్నాయి. బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నా, సీట్ల పంపకం మొదలు ఏ విషయంలోనైనా అన్నాడీఎంకే పెద్దన్న పాత్రలో ఉంటుందని పళినిస్వామి చెపుతున్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో, ముఖ్యంగా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల్లో హిందీ భాష పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకత తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపనున్నది.  ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకుని బీజేపీని పూర్తిగా తలెత్తుకోవడం అన్నాడీఎంకేకు ఇబ్బందిగా వుంది.  తమిళనాడు అసెంబ్లీ సీట్ల పంపకం చెరి సగంగా ఉండాలని కేంద్ర మంత్రి అమిత్‌షా ఇప్పటికే పళనిస్వామికి ఖరాఖండికి చెప్పినట్టు వార్తలు వచ్చాయి. ఇక తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలనే సాధించిన బీజేపీ, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు నాయకత్వంలో అధికార పీఠం చేజిక్కించుకునే వైపునకు కదులుతున్నది.రానున్న ఏడాది కాలంలో బిహార్, అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో మెజారిటీ రాష్ట్రాల్లో గెలవడం బీజేపీకి ఒక అగ్నిపరీక్ష లాంటిది. ముఖ్యంగా దక్షిణాదిన బీజేపీ విస్తరించడం అంత సులభం కాదుఅయితే కేవలం సంఘ్ అండదండలు ఉన్నంత మాత్రాన బీజేపీ విజయాలు సాధించగలుగుతుందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. నిజానికి సంఘ్ బలంగా ఉండడం వేరు, బీజేపీ బలంగా ఉండడం వేరు అన్న విషయం రెండు సంస్థలకూ తెలియనిది కాదు సంఘ్ అత్యంత బలంగా ఉన్న కర్ణాటకను ఒకప్పుడు బీజేపీ దక్షిణాది ద్వారంగా ఆ పార్టీ నేతలు అభివర్ణించారు. కాని క్రమంగా ఆ ద్వారం మూసుకుపోతున్నట్లు కనపడుతోంది. దేశమంతటా హిందూత్వ ప్రయోగం విజయవంతం అవుతున్నట్లు కనపడుతున్నప్పటికీ కర్ణాటకలో మాత్రం ఈ ప్రయోగం లింగాయత్‌ల అదుపులో ఉన్నట్లు స్పష్టమవుతోంది. అక్కడ పార్టీలో ఉన్న అంతర్గత పోరాటాన్ని అధిష్ఠానం అరికట్టలేకపోతోంది. నేతలు ఒకరిపై మరొకరు మీడియాకెక్కుతున్నారు. యడ్యూరప్పను, ఆయన కుమారుడు విజయేంద్రను మచ్చిక చేసుకునేందుకు ఇటీవల బలమైన ఎమ్మెల్యేను బసనగౌడ పాటిల్ యత్నాల్‌ను పార్టీ నుంచే బహిష్కరించారు. బీజేపీకి కర్ణాటకలో భవిష్యత్ లేదని త్వరలో ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తానని యత్నాల్ ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను అప్రతిష్ఠపాలు చేసేందుకు ముడా కుంభకోణాన్ని లేవనెత్తి, ఈడీని ప్రయోగించినా బీజేపీ విజయవంతం కాలేకపోయింది. విచిత్రమేమంటే సంఘ్ హేమాహేమీలు దత్తాత్రేయ హోసబలె, సిఆర్ ముకుంద్, ప్రస్తుతం జాతీయ స్థాయిలో సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా ఉన్న సంతోష్, హెచ్‌వి శేషాద్రి, పద్మనాభాచార్య తదితరులు ఆ రాష్ట్రానికి చెందినవారే. ఒకప్పటి సర్ సంఘ్ చాలక్ సుదర్శన్ కూడా మైసూరుకు చెందినవారే. నిజానికి మహారాష్ట్ర తర్వాత అత్యధిక సంఖ్యలో అగ్రశ్రేణి సంఘ్ నేతలు కర్ణాటక నుంచే వచ్చారు. కాని అదే కర్ణాటకలో ఇప్పుడు బీజేపీ రాజకీయ భవిష్యత్తు డోలాయమాన పరిస్థితిలో ఉన్నది. సంతోష్ జీ వల్లే దక్షిణాదిలో బీజేపీ దెబ్బతిన్నదని విమర్శలు చేసేవారు కూడా ఉన్నారు. తమిళనాడులో ఐపీఎస్ అధికారి అన్నామలైను ప్రవేశపెట్టి ఓట్ బ్యాంకును పెంచుకునేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో మళ్లీ అన్నాడీఎంకెపై ఆధారపడవలసిన స్థితి ఏర్పడింది. కేరళలో కూడా ఓటు శాతాన్ని పెంచుకోవడం తప్ప అసాధారణమైన విజయాలేమీ సాధించలేదు.

# ఇప్పుడు టార్గెట్ చైనా...

న్యూఢిల్లీ, జూలై 8,  ఇప్పటికే ఆర్థిక వ్యవస్థలో జర్మనీ దేశాన్ని పక్కన పెట్టాం. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. భవిష్యత్ కాలంలో చైనాను అధిగమించబోతున్నాం. అమెరికాకు దగ్గరగా వెళ్లబోతున్నాం.. ఆర్థికంగా ఎదగడం మాత్రమే కాదు.. రక్షణ పరంగా కూడా అంతే స్థాయిలో వృద్ధిని సాధించబోతున్నాం. ఇదేదో అడ్డగోలుగా చెబుతున్న మాట కాదు. సరదాగా చేస్తున్న వ్యాఖ్య అంతకన్నా కాదు. ఇటీవల పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ తర్వాత మన సైనిక సామర్థ్యం.. మన ఆయుధ సామర్థ్యం.. ప్రపంచానికి తెలిసింది. ముఖ్యంగా యుద్ధ విమానాలను వాడటం లో మనం ఉపయోగిస్తున్న సాంకేతికత ప్రపంచానికి సరికొత్తగా కనిపించింది. అయితే దీనిని ఇక్కడితోనే ఆపివేయాలని భారత ప్రభుత్వం అనుకోవడం లేదు. ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసుకోవాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థను భారతదేశం నిర్మించుకుంటున్నది.ఇప్పటికే డిఆర్డిఓ అత్యంత ఆధునికమైన ఆయుధాలను తయారు చేస్తున్నది. వచ్చే ఐదు సంవత్సరాలలో వివిధ రకాల 12 హైపర్ సోనిక్ యుద్ధ క్షిపణులు సిద్ధమవుతున్నాయి. ఇవి దాడి చేయడం మాత్రమే కాదు.. శత్రు దేశాల రక్షణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. ప్రాజెక్టు విష్ణు లో భాగంగా డిఆర్డిఓ ఈ మిషన్ చేపడుతోంది.. డిఆర్డిఓ చేపడుతున్న మిషన్ లో హైపర్ సోనిక్ గ్లైడ్ వెహికల్, హైపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్స్, హైపర్ సోనిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. దాడిలో అత్యంత వేగవంతమైన సామర్థ్యం.. అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానం వీటిలో ఉపయోగిస్తున్నారు. వీటి ద్వారా శత్రువులను అత్యంత బలంగా ఎదుర్కోవడం.. వెంటనే తుద ముట్టించడం వీటి లక్ష్యమని నిపుణులు చెబుతున్నారు.సరిగ్గా ఏడాది క్రితం డిఆర్డిఓ హైపర్ సోనిక్ మిస్సైల్ పరీక్షను అత్యంత విజయవ ంతంగా నిర్వహించింది. ఈ ప్రయోగం ద్వారా దేశ స్క్రామ్ జెట్ ఇంజన్ అభివృద్ధిలో ఇది కీలకమైన రాయిగా నిలిచింది.. అంతేకాదు ఈ వ్యవస్థలను అభివృద్ధి చేసి చైనా, రష్యా, అమెరికా స్థాయిలో భారత్ నిలిచింది. లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ కెపాసిటీ ఉన్న మోస్ట్ పవర్ఫుల్ కంట్రీస్ లో మన దేశం ఒకటిగా నిలిచింది. ధ్వని కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించే కెపాసిటీ ఉన్న ఆయుధాలను హైపర్ సోనిక్ అని పిలుస్తుంటారు. ఇలాంటి క్షిపణులను అడ్డుకునే వ్యవస్థ ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశం వద్ద లేదు. అయితే ఇటువంటి అత్యాధునిక హైపర్ సోనిక్ వెపన్స్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. వీటిని ఆర్మీ, నేవి, వాయు సేన కోసం డెవలప్ చేస్తోంది.ఇందులో ఫస్ట్ టైం ఎక్స్టెండెడ్ ట్రాజెక్టరీ లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. స్క్రామ్ జెట్ ఇంజన్ తో మాక్- 8 స్పీడ్ ను రీచ్ అయ్యే విధంగా దీనిని డెవలప్ చేస్తున్నారు. ఇది 2,500 కిలోమీటర్ల వరకు ఉన్న టార్గెట్ లను చేజ్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు 2030 కల్లా వీటిని మన ఆర్మీలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఆయుధాలు మన ఆర్మీకి ఐదు సంవత్స రాల కాలంలో అందుబాటులోకి వస్తాయి. ఇవన్నీ కూడా మన దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయి.శత్రు దేశాలు మన మీద దాడి చేయాలంటే ఆలోచిస్తాయి. అంతేకాదు బలమైన దేశాల కంటే మనమే ముందు వరుసలో ఉంటాం. అన్నిటికంటే ముఖ్యంగా రక్షణ వ్యవస్థలో అమెరికాతో సమానంగా ఉంటాం.

# తెరపైకి కన్నెపల్లి పంపుహౌస్ వివాదం

కరీంనగర్, జూలై 8 అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల మధ్య ఇటీవలి కాలంలో అనేక అంశాలపై మాటల యుద్ధం సాగుతోంది. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రెండు పార్టీల వాగ్వాదం జరుగుతుండగానే, తాజాగా కన్నెపల్లి పంపుహౌస్ వివాదం రెండు పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంపుహౌస్‌ను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుండగా, పంపుహౌస్ ఎప్పుడు ప్రారంభించాలో తమకు తెలుసని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడి చేస్తోంది. ఈ కన్నెపల్లి పంపు విషయంలో ప్రస్తుత, మాజీ నీటిపారుదల శాఖ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావుల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది.కాళేశ్వరంలోని కీలకమైన కన్నెపల్లి పంపుహౌస్‌లోని మోటార్లు 2022 గోదావరి వరదల్లో మునిగి పాడయ్యాయి. రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో తీవ్ర నష్టం జరిగింది. వీటిని మరమ్మతు చేసి పునరుద్ధరించడానికి వందల కోట్లు అవసరమని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇదిలా ఉండగా, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పి.సి. ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేసి విచారణ జరుపుతోంది. ఈ విచారణకు కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన ఇంజనీర్లు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ కమిషన్ నివేదిక ఆధారంగానే కాళేశ్వరం ప్రాజెక్టు విషయాల్లో ముందుకు సాగాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించుకుంది. ప్రస్తుతం కన్నెపల్లి పంపుహౌస్ మోటార్ల మరమ్మతు పనులు సాగుతున్నట్లు సమాచారం.గోదావరి నదిలో ప్రస్తుతం నీటి ప్రవాహం ఉన్నా కేవలం రాజకీయ కక్షతో కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లు ఆన్ చేయడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. "గోదావరిలో నీళ్లున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు తెరిచి ఉన్నా, కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా రోజుకు 2 టీఎంసీల (వేల మిలియన్ క్యూబిక్ అడుగులు) నీటిని ఎత్తిపోయవచ్చు. రైతులు సాగునీరు లేక అల్లాడుతున్నారు. వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులకు న్యాయం చేయాలి," అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి వాడుకుంటోందని హరీశ్ రావు విమర్శిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు అవసరమని, ఇప్పుడు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని హరీశ్ రావు వాదన.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లలో లోపాలు, కన్నెపల్లి పంపుహౌస్ నీట మునగడం వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అవినీతికి నిదర్శనమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎదురుదాడికి దిగుతున్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, వారి దోపిడీ కోసం కట్టింది. మామూలు పగుళ్లు కావు, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లే కుంగిపోయాయి. అలాంటి ప్రమాదకరమైన నిర్మాణాలను మేము ఎలా నమ్మగలం? వాటిని సరిదిద్దకుండా, ప్రాజెక్టు భద్రతను నిర్ధారించుకోకుండా నీటిని ఎత్తిపోవడం అంటే రైతుల ప్రాణాలతో, ఆస్తులతో చెలగాటమాడటమే అవుతుంది," అని మంత్రి ఉత్తమ్ ఘాటుగా స్పందించారు. "కాళేశ్వరం కమిషన్ నివేదిక వచ్చేవరకు, నిపుణుల కమిటీ అనుమతి లేకుండా పంపుహౌస్‌లను పూర్తిగా ఆన్ చేయలేము. ఇది రాజకీయ నిర్ణయం కాదు, ప్రజల భద్రతకు సంబంధించినది," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి కుండబద్దలు కొట్టి చెప్పారుఇలా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం సాగుతుంటే, వర్షాలు ఆశించిన రీతిలో రాకపోవడం, కన్నెపల్లి పంపుహౌస్ నుండి నీటి విడుదల కాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు పార్టీలు రాజకీయాలకతీతంగా సాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సైతం తమ సమస్యను దృష్టిలో పెట్టుకుని స్పందించాలని కోరుతున్నారు.అయితే, రెండు మూడు రోజులుగా కన్నెపల్లి పంపుహౌస్ చుట్టూ రాజకీయాలు సాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మాటల యుద్ధం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తున్నాయి. రైతులకు నీరు ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేస్తుంటే, నిపుణులు చెప్పకుండా నీరు ఇస్తే రైతుల ఆస్తులకే నష్టం జరుగుతుందని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు.

# రియల్ కుంభకోణం.. స్టార్ హీరో మహేష్ బాబుకు మరో నోటీసులు

హైదరాబాద్ జూలై 8, )సినీ సెలబ్రిటీలు ప్రముఖ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లు గా వ్యవహరించి చిక్కుల్లో పడుతున్నారు. ముఖ్యంగా సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి మాట్లాడుకోవాలి. రీసెంట్ గానే ఆయన శ్రీ సాయి సూర్య డెవలపర్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడం, కానీ ఆ సంస్థ మనీ లాండరింగ్ కేసులో చిక్కుకోవడంతో ఈడీ అధికారులు మహేష్ బాబు ని విచారణకు హాజరు కావాలని ఆదేశించడం వంటివి జరగడం మనమంతా చూసాము. అయితే మహేష్ బాబు విచారణకు హాజరు అయ్యాడో లేదో, అసలు ఈ వ్యవహారం ఎక్కడి దాకా వెళ్ళింది అనేది ఎవరికీ తెలియదు. ఈ అంశాన్ని అందరూ మర్చిపోయారు కూడా. కానీ ఇంతలోపే మరో రియల్ ఎస్టేట్ కుంభకోణం లో మహేష్ బాబు చిక్కుకున్నాడు. అయితే సాయి సూర్య డెవలపర్స్ సంస్థ మహేష్ బాబు యాడ్స్ ని ప్రచారం చేయడం వల్ల రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక మహిళ ఒక లే అవుట్ లో ఫ్లాట్స్ ని కొనుగోలు చేసిందటఒక్కో ఫ్లాట్ కి 34 లక్షల రూపాయలకు పైగా డబ్బులు తీసుకున్నారని, తీరా చూస్తే కొన్న ఫ్లాట్స్ మా పేరు మీద రిజిస్టర్ చేయడానికి అనుమతించలేదని ఆమె ఆరోపించింది. దీంతో కట్టిన డబ్బులను వెంటనే వెనక్కి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేయడంతో సాయిసూర్య డెవలపర్స్ సంస్థ ఎండీ సతీష్ చంద్రగుప్తా ఆమెకి కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించారట. మిగిలిన డబ్బుల కోసం అడిగితే అసలు అందుబాటులోకి రాలేదని ఆమె తన ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో ఆమె రంగారెడ్డి కన్స్యూమర్ ఫోరమ్ లో ఫిర్యాదు చేసింది. ఆమె పిటీషన్ ని క్షుణ్ణంగా పరిశీలించిన ఫోరమ్ అధికారులు సతీష్ గుప్త తో పాటు, ఆ యాడ్ ని ప్రమోట్ చేసిన మహేష్ బాబు కి నోటీసులు జారీ చేశారు. జులై 8న మీ న్యాయవాదులతో పాటు ఫోరమ్ ఎదుట హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.మరి మహేష్ బాబు ఈసారైనా విచారణకు హాజరు అవుతాడా?,లేక కేవలం తన న్యాయవాదులను పంపి సరిపెడుతాడా అనేది తెలియాల్సి ఉంది. ఈ అంశంపై సోషల్ మీడియా లో నెటిజన్స్ మహేష్ బాబు పై తీవ్రమైన ట్రోల్స్ వేస్తున్నారు. ఇంకా ఇలాంటివి ఎన్ని చేసావు బాబు అంటూ ఆయన్ని ట్యాగ్ చేసి ప్రశ్నిస్తున్నారు. మరి దీనిపై మహేష్ బాబు కానీ, ఆయన టీం కానీ రెస్పాన్స్ ఇస్తుందో లేదో చూడాలి. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి తో ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శరవేగంగా రెండు ప్రధానమైన షెడ్యూల్స్ ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం అప్పుడే పాతిక శాతం షూటింగ్ ని పూర్తి చేసుకుందట. ఆగష్టు 9 న మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుండి ఒక గ్లింప్స్ వీడియో ని విడుదల చేయబోతున్నారట మేకర్స్.

# బీఆర్ఎస్ తో టీడీపీ చెట్టా పట్టాల్...?

హైదరాబాద్, జూలై 8,తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత కీలకంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలుపు కోసం అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తున్నాయి. మూడు పార్టీలకూ ఉపఎన్నిక అత్యంత కీలకమే. ఎవరు గెలిస్తే వారికి ప్రజామోదం లభిస్తోందన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఆరు నూరైనా జూబ్లిహిల్స్‌లో గెలవాలన్న పట్టుదలగా అన్ని పార్టీలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీకి జూబ్లిహిల్స్ ఉపఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకం. ఇది ఆ పార్టీకి సిట్టింగ్ సీటు. ఇప్పటికే సిట్టింగ్ సీటు కంటోన్మెంట్ ను ఆ పార్టీ కోల్పోయింది. ఇప్పుడు జూబిహిల్స్ కోల్పోతే .. ఇప్పటికే ఆ పార్టీ పరిస్థితి డెడ్ అయిందని అది మరోసారి నిరూపితం అయిందని కాంగ్రెస్ నేతలు ఎగతాళి చేయడం ప్రారంభిస్తారు. అందుకే జూబ్లిహిల్స్ ఉ పఎన్నికను బీఆర్ఎస్   ప్రెసిడెంట్ కేసీఆర్ సీరియస్ గా తీసుకున్నారు.  మాగంటి గోపీనాథ్ మొదట తెలుగుదేశం పార్టీ తరపున గెలిచారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న ఆయన.. 2014లో పోటీ చేసే అవకాశాన్ని పొందారు. విజయం సాధించారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మరో రెండు సార్లు గెలిచారు. అయితే ఈ రెండు సార్లు గెలుపులో ఆయనకు టీడీపీ సానుభూతిపరుల సపోర్టు బాగా ఉపయోగపడింది. అయితే మజ్లిస్ పార్టీ మద్దతు కూడా ఉపయోగపడింది. మాగంటి గోపీనాథ్ కోసం.. టీడీపీ సానుభూతిపరులు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఉంటారని. ఈ సారి ఎవరు అభ్యర్థి అయినా బీఆర్ఎస్ కు ఓటు వేయరన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మజ్లిస్ పార్టీ కూడా బీఆర్ఎస్ పార్టీకి దూరం అయింది.  ఈ క్రమంలో టీడీపీ మద్దుత కోసం కేసీఆర్ ప్రయత్నించారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో లోకేష్ హాజరయినప్పుడు.. కేటీఆర్ కూడా వెళ్లారని.. అక్కడ అర గంట సేపు చర్చలు జరిపారని అంటున్నారు. మొత్తం రెండు సార్లు సమావేశం జరిగిందని అంటున్నారు. మాగంటి గోపీనాథ్ కుటంబసభ్యులకే టిక్కెట్ ఇస్తామని.. టీడీపీ తరపున సహకరించాలని కోరినట్లుగా చెబుతున్నారు.  అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ వర్గాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఖండించడం కూడా చేయలేదు. ఈ అంశంపై స్పందిస్తే ఇంకా ఎక్కువ ప్రచారం జరుగుతుందన్న ఉద్దేశంతో సైలెంట్ గా ఉన్నారని అంటున్నారు. అయితే అంతర్గతంగా మాత్రం.. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో టీడీపీ ప్రభావం ఏమి ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. టీడీపీకి ఎంత మద్దతు ఉ ంటుదో వైసీపీకీ అంతే ఉంటుందని తమ పార్టీకి ఎప్పుడూ వైసీపీ మద్దతుగానే ఉంటుందని గుర్తు చేస్తున్నారు.

## గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి..

**తన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి**

కరీంనగర్, జూలై 8 లేకలేక మంత్రి పదవి వచ్చింది. కానీ మంత్రి పదవి స్వీకరించిన కొన్ని రోజులకే నాకు ఇలాంటి శాఖలు కేటాయిస్తే ఏం చేసుకోవాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వాకిటి శ్రీహరి. గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలో అర్థం కావడం లేదని.. నాశనం అయిన శాఖలను కేటాయించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన శాఖలపై కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా నాశనం అయిన శాఖలను తనకు అప్పగించారని అన్నారు. యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖలు ఇస్తే నేనేం చేసుకోవాలి. గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి అంటూ మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన మొత్తం శాఖలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. వాకిటి శ్రీహరి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించినా అదృష్టం వరించింది. తెలంగాణ కేబినెట్ మంత్రి అయ్యారు. సామాజిక సమీకరణం కలిసి రావడంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తొలి ప్రయత్నంలోనే మంత్రి పదవితో జాక్ పాట్ కొట్టారు. మేజర్ పంచాయత్ మక్తల్ సర్పంచ్ గా విజయం సాధించిన వాకిటి శ్రీహరి అంచెలంచెలుగా ఎదిగి గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యే అయ్యారు. ముదిరాజ్ లకు కేబినెట్ లో బెర్త్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం ఫిక్స్ కావడంతో రాష్ట్ర మంత్రి అయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా చేసిన వాకిటి శ్రీహరి జిఖఅ మక్తల్ గా తెలంగాణలో రెండో అత్యధిక మెజార్టీ తెచ్చుకున్నారు. తరువాత మహబూబ్ నగర్ జిల్లా జిల్లా పరిషత్ లో కాంగ్రెస్ పార్టీ జిఖ ఫ్లోర్ లీడర్ గా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేట్ ఎన్నికలలో ఇంఛార్జ్ గా చేశారు. 2023లో జరిగిన ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొంది, తొలి ప్రయత్నంలోనే మంత్రి అయ్యారు. కానీ తనకు కేటాయించిన శాఖలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ అవుతోంది

## తమిళనాడులో స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టిన రైలు..

**ఇద్దరు విద్యార్థుల మృతి.**

**కడలూరుసమీపంలో ఘోర రైలు ప్రమాదం**

చెన్నై,తమిళనాడులోని కడలూర్ సమీపంలో ఈ ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సెమ్మన్కుప్పం రైల్వే క్రాసింగ్ వద్ద పాఠశాల విద్యార్థులతో వెళుతున్న వ్యాన్ను రైలు బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.విద్యార్థులతో కూడిన స్కూల్ వ్యాన్ సెమ్మన్కుప్పం వద్ద రైల్వే ట్రాక్ను దాటుతోంది. అదే సమయంలో వేగంగా వస్తున్న రైలు వ్యాన్ను ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వ్యాన్ నుజ్జునుజ్జయింది.

# బండి ఇదేం భాష...

వరంగల్, జూలై 8, కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు సైతం బీఆర్ఎస్ నేతల తీరును ఖండించారు. మీడియాకు రక్షణ కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్ఎస్ పార్టీ విమర్శించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'నా కొడుకు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయాడు. కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు. అదే అతని స్థాయి' అని మండిపడ్డారు. తమ పిల్లలు ఎవరూ ఖరీదైన దుస్తులు వేసుకోకూడదా.. బిచ్చగాళ్లలా తిరగాలా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వారిపై రెచ్చిపోయారు. 'మా పిల్లలు ఒక ఖరీదైన షర్ట్ వేసుకుంటే, బండి సంజయ్ వేల కోట్లు సంపాదించాడని ట్రోల్ చేస్తారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఇప్పుడిప్పుడే ఒక ఇల్లు కొన్నానని.. బీఆర్ఎస్, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. 'కేసీఆర్ కొడుకును, అతని కుటుంబాన్ని సవాల్ చేస్తున్నా. మీ కుటుంబం అంతా రండి. మా కుటుంబంతో సహా వస్తాం. ఏ గుడికైనా పోదాం, బినామీలతో సహా ఆస్తులపై ప్రమాణం చేద్దాం' అని ఆయన కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు.కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదని, నడవనివ్వమని బండి సంజయ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేయబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. 'ఏబీఎన్ మీద దాడి చేస్తామని బాహాటంగా చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటం సిగ్గుచేటు. తెలంగాణలో ఇకపై ఏ మీడియాపైన దాడి జరిగినా దానికి ప్రతిదాడి తప్పదు' అని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఇలాంటి ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు భయపడదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, మీడియాకు అండగా నిలబడటానికి బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.బండి సంజయ్ ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం తో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓవైసీకి చెందిన కళాశాల జోలికి వెళ్లబోమని ట్వీట్ చేయడంపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆ అధికారి నిర్ణయం సొంతమా లేక ప్రభుత్వ నిర్ణయమా..? కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలి' అని ఆయన డిమాండ్ చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని అనేక మంది పేదల ఇళ్లు, గుడిసెలు కూల్చివేసినప్పుడు గుర్తురాని మానవత్వం, ఇప్పుడు ఓవైసీకి చెందిన కళాశాల విషయంలో ఎందుకు గుర్తుకు వచ్చిందంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ నీతికి నిదర్శనమని బండి సంజయ్ పరోక్షంగా ఆరోపించారు. ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ.. మరొక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ పాలనా తీరును ప్రశ్నిస్తోందని ఆయన అన్నారు.ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పేదల ఇళ్లను కూల్చివేసేటప్పుడు మానవతా దృక్పథం చూపని ప్రభుత్వం, ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన వారి విషయంలో మాత్రం ఎందుకు సున్నితంగా వ్యవహరిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఈ రకమైన రాజకీయాలు సమాజంలో అసమానతలకు దారితీస్తాయని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలు ఈ ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో దీనికి తగిన గుణపాఠం చెబుతారని బండి సంజయ్ అన్నారు. బీజేపీ ఎప్పుడూ ప్రజా సమస్యల పక్షాన నిలబడుతుందని, ఎలాంటి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని ఆయన స్పష్టం చేశారు.

# నాలుగు పార్టీలకు ఉపఎన్నిక పరీక్ష

హైదరాబాద్, జూలై 8, తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి. కొనసాగుతున్న సహాయక చర్యలు మైనారిటీలూ ఎక్కువే... జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

# కార్పొరేషన్ లో విలీనం కానున్న మేడ్చల్ జిల్లా

హైదరాబాద్, జూలై 8 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కొత్త రూపు సంతరించుకోనుంది. ఇప్పటికే 24 నియోజకవర్గాలు, 150 డివిజన్లతో విస్తరించి ఉన్న గ్రేటర్ లో తాజాగా గ్రామ పంచాయతీలు లేని జిల్లాగా రూపుదిద్దుకున్న మేడ్చల్ జిల్లాలోని మున్సిపాలిటీలను విలీనం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మేడ్చల్ జిల్లాలో ఇప్పటికే ఉన్న 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లతో పాటు, కొత్తగా ఏర్పడిన 3 మున్సిపాలిటీలు కూడా గ్రేటర్‌లో భాగం కావడం వల్ల హైదరాబాద్ సరిహద్దులు మరింత విస్తరించి, మహానగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్ నగరానికి ఆనుకుని వేగంగా విస్తరిస్తున్న మేడ్చల్ జిల్లా రూపు రేఖలు మారిపోనున్నాయి. మరింత వేగంగా ఆ జిల్లా అభివృద్ధి చెందనుంది. మేడ్చల్ జిల్లాను పూర్తిగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విలీనం చేసేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వేగవంతమైన అభివృద్ధి కోసం, ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి తూంకుంట, అలాగే సికింద్రాబాద్ నుంచి కొంపల్లి వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల పనులను వేగంగా పూర్తిచేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మేడ్చల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 4 శాసనసభ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నాయి. వీటికి అదనంగా జిల్లాలో 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిని మినహాయిస్తే కేవలం 34 పంచాయతీలు మాత్రమే ఉండగా.. వాటిని కూడా కలిపి 3 కొత్త మున్సిపాలిటీలుగా (అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట) మార్చారు. దీంతో మేడ్చల్ జిల్లా ఇకపై గ్రామాలు లేని జిల్లాగా రూపుదిద్దుకుంది. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల రికార్డులను పురపాలక శాఖకు అప్పగించారు.పంచాయతీల్లో కార్యదర్శులుగా పనిచేసినవారు, ఎంపీడీవోలను నేరుగా పురపాలక శాఖలో విలీనం చేస్తున్నారు. వారి సర్వీస్ సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. సిబ్బంది ఎక్కువగా ఉన్న మున్సిపాలిటీల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని మాతృశాఖకు పంపుతున్నారు. పంచాయతీల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసిన వారికి వార్డుల్లో పనివిధానం, ఇతర కార్యకలాపాలను బట్టి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. సర్వే లెక్కలు, పన్నుల వసూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పనిచేసిన అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ఉద్యోగాలు ఇస్తున్నారు. అయితే, 34 పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడంతో ఉపాధి హామీ పథకం ఇకపై ఈ ప్రాంతాలకు వర్తించదు. మేడ్చల్ జిల్లాలో 17 వేల జాబ్ కార్డులుండగా.. క్రియాశీలకంగా పనిచేసే 6 వేల మందికి ఏటా రూ.3 కోట్ల వరకు చెల్లించేవారు. ఉపాధి హామీ లేనందున, మున్సిపల్ అధికారులు హరితవనాల అభివృద్ధి నిధుల కింద మొక్కలు నాటించి కూలీ చెల్లించే ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేశారు.జిల్లా గ్రేటర్‌లో విలీనం కావడం వల్ల మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి సేవలు మెరుగుపడతాయి. సికింద్రాబాద్-తూంకుంట, సికింద్రాబాద్-కొంపల్లి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తవుతాయి. ఇది ఉత్తర హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గిస్తుంది. గ్రేటర్‌లో విలీనం అయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అర్బన్ డెవలప్‌మెంట్ కింద వచ్చే నిధులు మేడ్చల్ జిల్లాకు సులభంగా అందుబాటులోకి వస్తాయి. అర్బన్ బాడీగా మారిన తర్వాత ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందుతాయి. వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపడతాయి.ఈ విలీనం ప్రతిపాదన చాలా కాలంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు ఎలివేటెడ్ కారిడార్ల పనుల వేగం దృష్ట్యా ఇది ఆచరణ రూపం దాల్చుతోంది. ఈ నిర్ణయం మేడ్చల్ జిల్లా భవిష్యత్ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# స్థానిక సమరానికి బీజేపీ సన్నద్ధం.

## కరీంనగర్ లో పార్టీ శ్రేణులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశం

## బిఆర్ఎస్ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా పార్టీ శ్రేణులకు బండి సంజయ్ దిశా నిర్దేశం

## మెజార్టీ స్థానాలు గెలుపే లక్ష్యంగా గల్లిగల్లికి కేంద్ర ప్రభుత్వం చేసిన పనులను తీసుకెళ్లాలని ఆదేశం

స్థానిక సంస్థల సమరానికి కమలదళం సన్నద్ధమయ్యింది. మెజార్టీ స్థానాలు గెలిపే లక్ష్యంగా పకడ్బందీ ప్రణాళికతో ప్రజల్లోకి వెళ్లేలా సిద్ధమైంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు అనుసరించాల్సని వ్యూహంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పార్టీ మండలాధ్యక్షులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపే వాళ్లెందరున్నారు? అని అడిగిన ప్రశ్నకు దాదాపు అందరూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని చేతులెత్తారు. ఈ నేపథ్యంలో వాళ్లను ఉద్దేశించి సంజయ్ ప్రసంగిస్తూ స్థానిక సంస్థల్లో వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ హవా ఎంత ముఖ్యమో, ఆ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్ధికి ఉన్న ఇమేజ్ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకని మీ పంచాయతీ, మండల, మున్సిపాలిటీల పరిధిలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న నాయకులంతా పోటీలో ఉండాలని సూచించారు. మిగిలిన వారంతా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకోవాలని ఆదేశించారు.

ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేలా కసితో పనిచేయాలని కోరారు. మండలాధ్యక్షులు సైతం తమ తమ మండలాల పరిధిలో అత్యధిక సర్పంచ్, వార్డు కౌన్సిలర్ స్థానాలను గెలిపించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకుని ఎన్నికల రంగంలోకి దిగాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానంగా రెండు అంశాలను ప్రచారం చేయాలని, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులివ్వకుండా స్థానిక సంస్థలను ఏ విధంగా నీరుగార్చారు....అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులివ్వకుండా ద్రోహం చేసిందనే విషయంతోపాటు 19 నెలల కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకుండా, కనీస అభివృద్ధి పనులు చేయకుండా ఏ విధంగా నష్టం చేకూరుస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. దీంతోపాటు గత 11 ఏళ్లలో పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందనే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లుసహా స్మశాన వాటికల నిర్మాణం దాకా కేంద్రం ఇచ్చిన నిధులతోనే నిర్మించారనే విషయాన్ని ఇంటింటికీ, గల్లీగల్లీకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# ప్రాంతీయ విద్వేషాలకు రెచ్చగొడుతున్న బీఆర్ఎస్

## కాంగ్రెస్ పైనున్న కోపాన్ని పత్రికలు, ఛానళ్లపై చూపిస్తున్నారు-ఎంపి చామల

హైదరాబాద్,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ వైఖరిని తీవ్రంగా తప్పు పట్టారు. టిఆర్ఎస్ అంటే తెలంగాణ అని ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా రాసే పత్రికలను టీవీలపై దాడులకు ఉపక్రమించడం సరికాదు. ఉద్యమ సమయంలో మాదిరి తిరిగి సెంటిమెంటును రగిలించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.బావ బామ్మర్దులు టిఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు ప్రేరేపిస్తున్నారు . టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాళ్ళ గురించి అనుకూలంగా రాసే పత్రికలే తెలంగాణ పత్రికలు అని, వాళ్ల గురించి అనుకూలంగా చూపించే టీవీ ఛానల్ తెలంగాణ ఛానల్ అని ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ గురించి ఎవరు నెగిటివ్ మాట్లాడొద్దు మేము చేసిన తప్పిదాలు రాయ వద్దు, ఛానల్ లో చూపించ వద్దు అంటే ఎలా అని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ గురించి ఎవరు నెగిటివ్ మాట్లాడినా, రాసినా ఆంధ్ర ఛానల్ అంటున్నారు. కేసీఆర్ ఎన్.టి.రామారావు దగ్గర బీఫామ్ కోసము అబద్ధం చెప్పి తర్వాత వచ్చి అజయ్ అన్న పేరుని తారక రామారావుగా మార్చుకున్నారు. కానీ ఆంధ్ర తెలంగాణ మధ్యన వ్యత్యాసం తీసుకొచ్చి అందరూ సుఖంగా ఉన్న హైదరాబాద్ నగరంలో ప్రజలను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్ స్నేహితులంతా ఆంధ్ర వాసులే, ఆయన తిరిగిన ఫిలిం ఇండస్ట్రీకి సంబంధించిన మిత్రులందరూ ఆంధ్ర వాళ్ళే. కేటీ రామారావు చదువుకున్నది గుంటూరు విజ్ఞాన్ కాలేజీలో . విజ్ఞాన్ కాలేజీ లో చదివి జ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నాడు. తెలంగాణ ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. ఈరోజు మేము హైదరాబాద్ ని గ్లోబల్ సిటీ గా చేయాలనుకుంటున్నాం. ఒక మంచి రైసింగ్ తెలంగాణ స్లోగన్ తో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతోంది . కాంగ్రెస్ పార్టీ మీద కోపాన్ని పత్రికల మీద టీవీ ఛానల్ మీద చూపిస్తున్నారు. పదేళ్ల మీ అధికారం గురించి ..ఇప్పుడు మీరు చేసుకున్నటువంటి చెడు ప్రచారం గురించి ఛానల్ చెప్పక తప్పదు కదా . చెప్పినప్పుడు మీరు ఒక రాజకీయ పార్టీగా ఉండి మంచిని ,చెడును రెండింటిని ఆస్వాదించడం నేర్చుకోవాలి. అది కాకుండా దాడి చేయడమే కాకుండా ఇంకా దాడులు చేస్తామని మాట్లాడడం సరికాదు. కేసీఆర్ మీరు ఫామ్ హౌస్ లో ఉండి మీ అల్లుడు మీ కొడుకులు రెచ్చగొట్టి కార్యకర్తలతో మాట్లాడిస్తారు. దేశంలో తెలంగాణను ముందుంచే ప్రయత్నం చేస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఈ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతోంది. ఇక్కడున్న వ్యాపారస్తులను కానీ పత్రికల యాజమాన్యాలను గాని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

# వెనుకబడ్డాను అనే భావనలో కెటిఆర్ : అద్దంకి

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ పేరులోనే తెలంగాణ ఉండటం ఇష్టం లేకే బిఆర్ఎస్ అని మార్చుకున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ( తెలిపారు. తెలంగాణాను నట్టేట ముంచిందే బిఆర్ఎస్ అని అన్నారు. ఈ సందర్భంగా సిఎల్పి కార్యాలయంలో కాంగ్రెస్ నేతల మీడియా సమావేశంలో ఆయన



మాట్లాడుతూ.. అనుకూలంగా రాయలేదని మీడియాలో ఆంధ్ర, తెలంగాణ అనే విద్వేషాలు రెచ్చగొడతారా? అని ప్రశ్నించారు. బేసిన్లు, బేషజాలు లేకుండా ఎపి కూడా నీళ్లు తీసుకోవాలని మాట్లాడలేదా? అని అద్దంకి నిలదీశారు. ఏడాదిన్నర రైతుల ఖాతాల్లోనే రూ. 50 వేల కోట్లు వేశామని తెలియజేశారు.నిరంకుశంగా వ్యవహరించింది ఎవరో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. మాజీ మంత్రి హరీష్ రావు, కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత మధ్య పోటీ నెలకొందని అన్నారు. హరీష్ రావు, కవిత దూసుకుపోతుంటే వెనుకబడ్డాను అనే భావనలో కెటిఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. హరీష్ రావు, కవిత మధ్య ఉనికి చాటుకునేందుకే కెటిఆర్ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీలో(ఃఖీు జూజీటీబిఎ) నలుగురు తప్ప ఇంకెవరైనా ఉన్నారా? అని అన్నారు.

# గోడ తీస్తే 3.. మూస్తే 8 కి.మీ.. అడ్డుగోడపై 'హైడ్రా' కొరడా, 25 వేల మందికి ఊరట

వరంగల్, జూలై 8, (న్యూస్ పల్స్)గ్రేటర్ హైదరాబాద్‌లో అక్రమణల తొలగింపునకు హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది. మెరుగైన రవాణా సౌకర్యాల కోసం వందల నిర్మాణాలను కూల్చివేసింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డుగా గోడలు కట్టిన గేటెడ్ కమ్యూనిటీలపై హైడ్రా చర్యలు మొదలుపెట్టింది. తాజాగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్లంపేట-బాచుపల్లి మధ్య ప్రణీత్ ఆంటిల్యా కాలనీ కట్టిన అడ్డుగోడను హైడ్రా తొలగించింది. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని.. దారిని అడ్డుకోవద్దని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజల ఏళ్లనాటి పోరాటానికి న్యాయం దక్కింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే వందల ఇండ్లు, నిర్మాణాలను నేలమట్టం చేసింది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు హైడ్రా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. నగరంలోని పలు గేటెడ్ కమ్యూనిటీలు, ప్రైవేట్ వెంచర్లు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డంగా గోడలు నిర్మించడం వల్ల ప్రజలు దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పలు కాలనీల్లో అడ్డగోడలను కూల్చివేసి, దారులు లేని ప్రాంతాలకు రోడ్లు నిర్మిస్తోంది. తాజాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట- బాచుపల్లి మధ్య నెలకొన్ని ఓ దారి వివాదానికి పరిష్కారం చూపింది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్‌రోడ్స్ మీదుగా ప్రగతినగర్‌కు చేరుకోవడానికి ఉన్న సులభమైన మార్గానికి ప్రణీత్ ఆంటిల్యా అనే కాలనీ నివాసులు అడ్డుగా గోడ కట్టడంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వాస్తవానికి ఫాఖీఖీ ఎగ్జిట్ నుంచి ప్రగతినగర్‌కు కేవలం 3 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కట్టిన అడ్డుగోడ కారణంగా సుమారు 25,000 మందికి పైగా ప్రజలు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. మల్లంపేట గ్రామ ప్రజలతో పాటు, ప్రణీత్ లీఫ్ కాలనీ, ఆకాష్ వెంచర్, డ్రీం వ్యాలీ కాలనీ, గ్రీన్‌పార్కు కాలనీ, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ, ఏపీఆర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, లక్ష్మి శ్రీనివాస్ కాలనీ, హెచ్ ఎండీఏ తో పాటు మరిన్ని కాలనీల వాసులు ఈ అడ్డుగోడ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. గోడ తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడల్పుతో కూడిన దారి లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. గతంలో ఈ ప్రాంతం గుండా బండ్ల బాట ఉండేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ మేరకు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.ప్రణీత్ ఆంటిల్యా నివాసులు మాత్రం తమ కాలనీ గుండా రాకపోకలు పెరిగితే ఇబ్బందులు పడతామని, తమకు గోస మొదలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై స్పందించిన హైడ్రా... లోతైన పరిశీలన చేసింది. హెచ్ ఎండీఏ అనుమతులు పరిశీలించగా.. ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని స్పష్టమైంది. అనుమతుల్లో 7వ అంశం ప్రకారం.. నివాస ప్రాంతాలకు చుట్టూ ప్రహరీ నిర్మించరాదని, ముఖ్యంగా రహదారులకు అడ్డంగా గోడలు నిర్మించరాదని, పక్కన ఉన్న కాలనీవాసులకు దారి చూపాలని స్పష్టంగా ఉంది.ఈ నిబంధనల ఆధారంగా హైడ్రా ఇటీవల అక్కడి ప్రహరీలను తొలగించింది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కాలనీ వాసుల అభ్యంతరాలతో మరింత లోతుగా అధ్యయనం చేసింది. రెవెన్యూ అధికారులు కూడా ప్రణీత్ ఆంటిల్యా నివాసాల మధ్య నుంచే గతంలో బండ్ల దారి ఉండేదని ధృవీకరించారు. నిజాంపేట మున్సిపల్ అధికారులు కూడా ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదని నిర్ధారించారు. దీంతో హైడ్రా, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇరుపక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని, దారి ఇవ్వాల్సిందేనని స్పష్టంగా నిర్ణయించారు.

## శ్రావణ మాసంలో 3 లక్షల ఇళ్ల గృహప్రవేశం



విజయవాడ, జూలై , 8 ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు గుడ్ న్యూస్ చెప్పింది. శ్రావణ మాసంలో పేదలకు ఇళ్లు కేటాయించాలని నిర్ణయించింది. ఈ నెలాఖరు నుంచి వచ్చే నెల మొదటి వారం వరకూ దాదాపు మూడు లక్షల ఇళ్లను లబ్దిదారులకు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. శ్రావణమాసంలో పేదల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు చేయించాలని సిద్ధమయింది. ఇప్పటికే పనులు పూర్తి చేయడం కోసం లబ్దిదారులకు మూడు వందల కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రభుత్వం అధికారులను కూడా ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ మూడు లక్షల ఇళ్లను... కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో పేదలకు మూడు లక్షల ఇళ్లను అప్పగించి వారిని ఇంటి యజమానులుగా చేయాలన్న లక్ష్యంతో ఈ మెగా ఈవెంట్ కు శ్రీకారం చుట్టింది. ఈ సామూహిక పేదల ఇళ్ల గృహప్రవేశాలను శ్రావణమాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తిచేస్తున్నారు. మిగిలిపోయిన పనులను వీలయినంత త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అధికారులకు అందాయి.. గత ఏడాది కాలంలో దాదాపు 2.30 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. చిన్న చిన్న పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇక రూఫ్ స్థాయిలో దాదాపు ఎనభై ఏడు వేల ఇళ్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. లింటెల్ స్థాయిలో 1.2 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉండగా, పునాది వేసిన ఇళ్లు యాభై వేల వరకూఉన్నాయి. దీంతో వీటిని పూర్తి చేయడానికి అధికారుల సిద్ధమయ్యారు. ఇసుక కూడా సిద్ధంగా ఉంచడంతో వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నారు.లబ్దిదారులకు సాయం... మంజూరయిన ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వం లక్షన్నర రూపాయలు చెల్లిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద మరో ముప్ఫయి వేలు అదనంగా ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనికి అదనంగా వెయ్యి రూపాయలుచెల్లిస్తుంది. రూరల్, అర్బన్ ఏరియాల్లోని ఎస్సీ లబ్దిదారులకు , బీసీలకు యాభై వేల రూపాయలు చొప్పున, ఎస్టీలకు 75 వేల రూపాయలు, ఆదివాసీ గిరజనులకు లక్ష రూపాయలు అదనంగా సాయం అందిస్తుంది. వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి శ్రావణమాసంలో మూడు లక్షల ఇళ్లను ఒకేసారి ప్రారంభించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు.

# అడ్డగోలుగా వయాగ్రా...

కాకినాడ, జూలై 8, గోదావరి జిల్లాల్లో వయాగ్రా, అబార్షన్ టాబ్లెట్ల అడ్డగోలు అమ్మకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు డ్రగ్ కంట్రోల్ అధికారులు. మెడికల్ షాపుల్లో సోదాలు చేసి పాత రికార్డ్స్ కూడా పరిశీలిస్తున్నారు. తనిఖీల్లో అనేక షాకింగ్ విషయాలు బైటికొస్తున్నాయి.అబార్షన్ ట్యాబ్లెట్స్ అమ్మకాలు పెంచడానికి సేల్స్‌మెన్‌కు టార్గెట్లు పెట్టి మరీ దందాకు పాల్పడుతున్నారు అక్రమార్కులు. ఫార్మా కంపెనీల్లో పనిచేసి మానేసినవాళ్లేమెడికల్ రిప్రజెంటేటివ్స్ ద్వారా వయాగ్రా సేల్స్‌కి తెగిస్తున్నట్టు తేలింది. టార్గెట్ పూర్తి చేయాలన్న ఒత్తిళ్లు భరించలేక బ్లాక్‌లో మందులు అమ్ముతున్నారు. అబార్షన్ కిట్లు, వయగ్రా టాబ్లెట్లు అడిగిందే తడవుగా అమ్మిన దుకాణదారులపై చర్యలు తప్పవంటున్నారు అధికారులు.వయాగ్రా? అది షెడ్యూల్డ్ ఊ కేటగిరీకి చెందిన మెడిసిన్ అనీ, ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మనేకూడదని తెలిసినా.. షాపుల్లో మాత్రం అంతా విచ్చలవిడితనమే. కౌంటర్లో చెయ్యి పెట్టి అడిగితే చాలు.. స్టాకు లేకపోయినా తెప్పించి మరీ ఇస్తారు. వయాగ్రా మందులు ఆఫ్‌లైన్లోనే కాదు ఆన్‌లైన్‌లో కూడా విచ్చలవిడిగా అమ్మకమౌతున్నాయి. అక్కడైతే అధికారుల తనిఖీలుండవు, అమ్మే వాళ్లకు కొనేవారు ఎవరో కూడా తెలీదు .. కొన్నవాళ్ళు వాటిని వాడి ఏమైపోతారన్న కనీస స్పృహ కూడా ఉండదు. కొన్ని ప్రతికూల ఎంజైముల్ని నియంత్రించి, రక్తప్రసరణ పెరగడం కోసమే తయారయ్యే మెడిసిన్ వయాగ్రా. ఒక్కో వయసు వారికి ఒక్కో రీతిలో ఉండే బ్లడ్ ఫ్లోను వయాగ్రాతో సమతుల్యం చెయ్యొచ్చు కానీ.. అవగాహన లేకుండా మోతాదుకు మించి వాడితే.. తాత్కాలిక తృప్తి సంగతి అటుంచితే తలనొప్పి, జీర్ణకోశసమస్యలు, గుండెపోటు లాంటి తీవ్ర సమస్యలు పక్కా.వయాగ్రా.. ఎంత బెటర్‌మెంట్ ఇస్తుందని ఆశపడతారో.. అంతకంటే ఎక్కువ సైడ్ ఎఫెక్ట్స్ బాధపెడతాయ్. హార్ట్ ఎటాక్స్‌కి దారితియ్యొచ్చు? కిడ్నీలపై చెడుప్రభావం చూపనూవచ్చు. దాంతో ప్రమాదం ఉంది కనుకనే అమ్మకాలపై నియంత్రణ పెట్టారు. దాన్ని మీరి.. విచ్చలవిడిగా విక్రయించడం మొదలైతే?దాన్ని వాడేవాళ్ల మెంటల్ స్టేటస్‌ను ఎవరూ కంట్రోల్ చెయ్యలేరు. ఇదే ముఠా ఇంకాస్త విజృంభించి సిటీల్లోకి పాకితే పరిస్థితి మరీ దారుణంగా మారుతుంది కనుక.. ఉక్కుపాదం మోపుతోంది డ్రగ్ కంట్రోల్ విభాగం.

## పెన్షన్ లైన్ లో దొంగతనం

ఏలూరు,ఏలూరు పట్టణంలో దొంగలు స్వైర విహారం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్షన్ లైన్ లో నివాసం ఉంటున్న మాజీ మంత్రి, ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు వ్యక్తిగత సహాయకుడు సమర్పణరావు ఇంటిలో దొంగతనం చెయ్యడానికి ఒక అగంతకుడు విశ్వప్రయత్నం చేశాడు.తెల్లవారు జామున 4:00 గంటలకు గోడ దూకి ఇంట్లోకి దూరి తలుపులు తియ్యడానికి విశ్వప్రయత్నం చేశాడు అనంతరం 2 వ ఫ్లోర్ కు చేరి అక్కడ డోర్ తీయడానికి ప్రయత్నించి విఫలమై అందుబాటులో ఉన్న విలువైన బూట్లు దొంగిలించాడు.ఈ సంఘటనతో కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు.స్థానికంగా యువకులు గంజాయి మత్తులో ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఈ పని చేసిందికూడా స్థానికుడే అని పలువురు తెలియజేశారు.

# ఏఐతో దోమలకు చెక్...

ఒంగోలు, జూలై , 08,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దోమల బెడదను నివారించడానికి సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌ను విజయవాడ, విశాఖ, కర్నూలు, నెల్లూరు, కాకినాడ, రాజమండ్రి నగరాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఈ వ్యవస్థ ద్వారా దోమల ఉత్పత్తి ప్రాంతాలను గుర్తించి డ్రోన్ల ద్వారా రసాయనాలు పిచికారీ చేసి దోమలను నియంత్రిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలనలో సాంకేతికతకు పెద్ద పీట వేస్తున్న సంగతి తెలిసిందే. పాలనలో సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు తీసుకువచ్చింది. అలాగే పురపాలికల్లో సమస్యలను ప్రజలు నేరుగా ప్రభుత్వానికి తెలియజేసేలా పురమిత్ర పేరుతో యాప్ కూడా తీసుకువచ్చారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు ఏఐ సాయంతో దోమలకు చెక్ పట్టాలని ప్లాన్ చేస్తోంది. మోడ్రన్ టెక్నాలజీ వాడి దోమలను నియంత్రించాలనేది ఏపీ ప్రభుత్వం ఆలోచన. ఈ క్రమంలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాంతాలలో అమలు చేయానున్నారు. విజయవాడ, విశాఖ, కర్నూలు, నెల్లూరు, కాకినాడ, రాజమండ్రి వంటి ప్రాంతాల్లో ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ అమలు చేస్తారు. ఇక్కడ వచ్చే ఫలితాలను అనుసరించి.. తర్వాత దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు. ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ఓ ప్రైవేట్ సంస్థ రూపొందించింది. ఈ విధానంలో భాగంగా.. దోమల ఉత్పత్తి ఎక్కువగా ఉండే 66 ప్రాంతాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే సెన్సార్లు ఏర్పాటు చేస్తారు. ఈ సెన్సార్లు.. ఆ ప్రాంతంలో దోమల సాంద్రత, అలాగే ఉష్ణోగ్రత వంటి వివరాలను సేకరించి.. సెంట్రల్ సర్వర్‌కు సమాచారం పంపుతుంది.ఈ సమాచారం ఆధారంగా ఆయా ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో దోమల నియంత్రణ కోసం రసాయనాలు పిచికారీ చేస్తారు. స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా సమయం ఆదా కావటంతో పాటుగా ఖర్చు కూడా కలిసి వస్తుందని.. అధికారులు చెప్తున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న ప్రాంతాల్లో స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ మంచి ఫలితాలను ఇస్తే.. రాష్ట్రంలోని మిగతా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో దీనిని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. దోమల నియంత్రణ ద్వారా వ్యాధులను అరికట్టాలని.. ప్రజారోగ్యం కాపాడాలనేది ప్రభుత్వం ఆలోచన. ఆ రకంగా టెక్నాలజీ సాయంతో దోమలను నియంత్రించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

# ఆనం వర్సెస్ నారాయణ

నెల్లూరు, జూలై 8, నెల్లూరులో ఇద్దరు మంత్రుల మధ్య పొసగడం లేదని తాజాగా బయటపడింది. నెల్లూరులో వీఆర్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యా మంత్రి లోకేష్ పాల్గొన్నారు. మంత్రులు నారాయణతో పాటు ఆనం రామనారాయణరెడ్డి కూడా పాల్గొన్నారు. అందరూ స్కూల్ ఓపెనింగ్ గురించి మాట్లాడారు. అయితే మంత్రి ఆనం మాత్రం అనూహ్యంగా స్కూల్ కు మున్సిపల్ కార్పొరేషన్ పేరు పెట్టడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆనం రామనారాయణ రెడ్డి వీఆర్ హైస్కూల్‌ను మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌గా మార్చడంపై వేదికపై అభ్యంతరం వ్యక్తం చేశారని, స్కూల్ అభివృద్ధికి మున్సిపల్ మంత్రి సహకరిస్తే అది మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్ ఎలా అవుతుందని ప్రశ్నించారని తెలుస్తోంది. చాలా మంది కాంట్రాక్టర్లు తమ సీఎస్ఆర్ ఫండ్స్ ఇస్తే స్కూల్ రీఓపెన్ అయిందన్నారు. మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి , పొంగూరు నారాయణ మధ్య స్కూల్ విషయంలో



వివాదాలు ఉన్నట్లుగా ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ పేరు వివాదంపై మంత్రి నారాయణ ఎలాంటి కామెంట్లు చేయలేదు. నెల్లూరులోని వీఆర్ హైస్కూల్ అసలు పేరు వెంకటగిరి రాజా హైస్కూల్. 2021లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో మూతపడింది. గత ప్రభుత్వ హయాంలో స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది, దీని వల్ల నిర్వహణ కష్టమైంది. స్కూల్ భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం, తగిన నిర్వహణ మరియు ఆధునీకరణ లేకపోవడం కూడా మూతకు కారణమైంది. ఎయిడెడ్ సంస్థల ఆస్తులపై దృష్టి పెట్టి స్కూల్‌ను మూసివేసేలా చేసిందని విమర్శలు ఉన్నాయి. 2025లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి పొంగూరు నారాయణ , నారా లోకేష్ ఆధ్వర్యంలో, రూ. 15 కోట్ల నిధులతో స్కూల్‌ను ఆధునీకరించి, అంతర్జాతీయ ప్రమాణాలతో జూలై 7, 2025న తిరిగి ప్రారంభించారు. ఎన్‌సీసీ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ ఇచ్చింది. మంత్రివర్గంలో నెల్లూరు జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఒకరు పొంగూరు నారాయణ కాగా..మరొకరు సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి. ఆనం దేవాదాయశాఖను చూస్తున్నారు. పొంగూరు నారాయణ మున్సిపల్ మంత్రిగా ఉన్నారు. ఆయనే మున్సిపల్ కార్పొరేషన్ పేరును పెట్టించారని ఆనం భావిస్తున్నారు. గతంలో వీఆర్ స్కూల్ తమ నిర్వహణలో ఉండేదని.. తమపై కోపం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా నిర్వీర్యం చేసి మూసేయించారని అన్నారు. అయితే మున్సిప్ల పేరు పెట్టకుండా.. ఎవరు పేరు పెట్టాలి.. ఆనం కుటుంబీకుల పేరు పెట్టాలా లేకపోతే.. సీఎస్ఆర్ ఫండ్స్ ఇచ్చిన కంపెనీ పేరు పెట్టాలా అన్నదాన్ని మాత్రం.. ఆనం చెప్పలేదు. ఈ వ్యవహారంతో నెల్లూరు జిల్లాలోని మంత్రుల మధ్య పొసగడం లేదని అర్థం అవుతుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి

# స్ట్రీట్ ఫైట్ కు సిద్ధమవుతున్నారా?

విజయవాడ, జూలై 8, ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ నాయకులకు భయం పోయినట్లుంది. ఇన్నాళ్లు రెడ్ బుక్ అని భయపడి కొంత వెనక్కు తగ్గిన వారు ఇప్పుడు తలెత్తి మరీ తొడకొడుతున్నారు. నిన్న మొన్నటి వరకూ ఇద్దరు ముగ్గురు వైసీపీ నేతలు మాత్రమే బయటకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేసేవారు. వరస కేసులు నమోదవుతుండటంతో పాటు అక్రమ కేసులు బనాయిస్తుండటంతో కొంతకాలం మౌనం పాటించడమే మంచిదని భావించి తమ నియోజకవర్గానికే కొందరు వైసీపీ నేతలు పరిమితం కాగా, మరికొందరు మాత్రం వ్యాపారాలు చూసుకుంటూ రాజకీయాలకు దూరంగా కాలం వెళ్లబుస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏడాది అయిన తర్వాత మాత్రం నేతలందరూ ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడటంతో పాటు ప్రధానంగా తమకు కూటమి వల్ల ఇబ్బందులుగా ఉన్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ కొంత అనుకూలత కనిపిస్తుండటంతో ఇప్పుడిప్పుడే మీడియా ముందుకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. వల్లభనేనివంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారు జైలుకెళ్లి బయటకు వచ్చారు. కేసులు పెట్టినా మహా అయితే రెండు నుంచి మూడు నెలలు జైల్లో ఉంటామని, ఆ తర్వాత నియోజకవర్గంలో సానుభూతి పెరగడంతో పాటు తమకు వచ్చే ఎన్నికల్లో అడ్వాంటేజీగా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. అందుకే దమ్ముంటే కేసులు పెట్టుకోవాలంటూ సవాల్ విసురుతున్నారు.వైఎస్ జగన్ పదే పదే వచ్చే ఎన్నికల్లోనూ గెలుపు తథ్యమని చెబుతుండటంతో పాటు అవసరమైతే కొత్త తరం నేతలను ఎంపిక చేస్తామని చెబుతుండటంతో ఇక బయటకు రాక తప్పడం లేదు. ప్రధానంగా జగన్ కూడా ఎవరు ఈ ఏడాది నుంచి యాక్టివ్ గా ఉన్నారు? ఎవరు ప్రజలకు, కార్యకర్తలకు దూరంగా ఉన్నారన్న లెక్కలు తీస్తున్నారట. వారు ఇన్నాళు బయటకు రాకపోవడానికి గల కారణాలపై కూడా నివేదికలు తెప్పించుకున్నారని తెలిసిన నేతలు ఇక అసలుకే ఎసరు వస్తుందని భావించి ఇప్పుడు స్ట్రీట్ ఫైట్ కు సిద్ధమయ్యారు. జగన్ కూడా వరసగా కార్యక్రమాలను ఇస్తుండటం, ఏ నియోజకవర్గాల్లో ఎవరు పాల్గొన్నారన్నది రిపోర్టులు తెప్పించుకోవడంతో కొంత నేతల్లోనూ అలజడి స్టార్టయిందంటున్నారు.మొన్నటి వరకూ ఉత్తరాంధ్ర నేతలు పెద్దగా యాక్టివ్ గా లేరు. అలాగే తూర్పు గోదావరిజిల్లా నేతలు కూడా తమకు రాజకీయ భవిష్యత్ ఉంటుందా? లేదా? అన్నసందేహంలో ఉన్నారు. అయితే కాపు సామాజికవర్గంలోనూ కొంత సానుకూలత ఏర్పడటంతో పాటు జగన్ వైపు కొన్ని వర్గాలు మొగ్గు చూపుతున్నాయని తెలుసుకున్న నేతలు ఇక దూకుడుగా వెళ్లాలని నిర్ణయించుకున్నట్లే కనపడుతుంది. మరొక వైపు ఏదో ఒక సమస్యపై జగన్ జిల్లాల పర్యటనలకు వస్తుండటంతో కూడా తమ ప్రాంతానికి వచ్చినప్పుడు జగన్ కు తప్పుడు సమాచారం ఎవరైనా ఇస్తారేమోనని చెప్పి కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారట. పార్టీ కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఏడాదిలోనే ఫ్యాన్ పార్టీలో ఎంత మార్పు అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్నారు.


# జనవరి నుంచి మరో 62 అన్న క్యాంటీన్లు




కాకినాడ, జూలై 8, ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్‌లపై ప్రజల్లో పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. అందుకే దీన్ని ప్రతి అసెంబ్లీ నియోజవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే దాదాపు 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పుడు మిగతా 62 నియోజకవర్గాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జనవరి నాటికి ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం బిల్డింగ్‌లు నిర్మిస్తుంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ప్రక్రియ కూడా ప్రారంభించేశారు. ఈ భవనాలను డిసెంబర్‌కు పూర్తి చేసి జనవరిలో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని చూస్తున్నారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రూ.61 లక్షలతో ఒక్కో భవనం నిర్మిస్తున్నారు. అంటే ఇప్పుడు కొత్తగా నిర్మించే భవనాలకు ప్రభుత్వం రూ.41.70 కోట్లు ఖర్చు చేస్తుంది. పేదలి ఆకలి తీర్చేందుకు ఈ అన్న క్యాంటీన్ కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్‌లు ఉన్నాయి. వాటిలో 1,84,500 మంది ఫుడ్ తీంటున్నారు. దీనిపై ప్రభుత్వం నెలకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తోంది. అంటే ఏడాదికి రూ.132 కోట్లు వెచ్చిస్తోంది. అన్న క్యాంటీన్‌లలో ఐదు రూపాయలకే అన్నం పెట్టడంతో ఈ క్యాంటీన్లు ప్రజాదరణ పొందాయి. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం కూడా పెడుతున్నారు. ఇలా ఫుడ్ పెట్టేందుకు టిఫిన్‌పై 17 రూపాయలు, మధ్యాహ్నం, రాత్రి భోజనంపై చెరో 29 రూపాయలు ఖర్చు చేస్తోంది. మొత్తంగా ఒక వ్యక్తి అన్న క్యాంటీన్‌లో మూడు పూటల భోజనం చేస్తే ఆ వ్యక్తిపై 75రూపాయలు ఖర్చు పెడుతున్నందన్నమాట. క్వాలిటీ ఫుడ్ ఐదు రూపాయలకే పెడుతుండటంతో నియోజక వర్గస్థాయిలో పెడితే మంచిందనే ఆలోచన ప్రజల్లో వచ్చింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు 70 అన్న క్యాంటీన్‌లు ఏర్పాటుకు ఓకే చెప్పారు. ఇప్పుడు ఉన్నవి ఎక్కువ పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. అందుకే ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో క్యాంటీన్ ఉండేలా సర్దుబాటు చేస్తున్నారు. కొత్తగా మరో 62 నిర్మిస్తున్నారు. వాటిని జనవరిలో ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు.

# మూలపేట నుంచి మరో జాతీయ రహదారి

విశాఖపట్టణం, జూలై 8, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది.. ఉత్తరాంధ్రలో కీలకమైన మరో గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు లైన్ క్లియర్ అయ్యింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ హైవే నిర్మాణం కానుంది. ఇటీవల ఈ హైవే గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.. దీంతో ఓకే చెప్పారు. ఈ హైవే మూలపేట పోర్టుకు అనుసంధానంగా ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా, వేగంగా వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుందంటున్నారు. విశాఖపట్నం నుంచి భీమిలి వరకు జాతీయ రహదారి ఉంది.. భోగాపురం దగ్గర ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోంది.. అటు శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు ఆరు లేన్ల రహదారి అవసరం ఉందన గుర్తించారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టుకు, మూలపేట పోర్టుకు కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు.. విశాఖపట్నం వరకు లింక్ చేయనున్నారు. అటు పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటుగా ఆక్వా పరిశ్రమలు కూడా వస్తాయని భావిస్తున్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ హైవేకు సంబంధించి ఫోకస్ పెట్టారు. ఆయన కూడా ఈ కోస్టల్ నేషనల్ హైవే ఆవశ్యకతను కేంద్రానికి వివరించారు. అయితే సుమారు 200 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు భూ సేకరణ ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ హైవేకు సంబంధించి ఆదేశాలు ఇంకా రాలేదని.. ఒకవేళ వస్తే కనుక డీపీఆర్ రెడీ చేస్తామంటున్నారు అధికారులు. ఈ ప్రాంతంలో అటవీ, తీరప్రాంత, జిరాయితీ, స్థలాలు ఎంత అవసరమో గుర్తిస్తామన్నారు.మరోవైపు మూలపేట పోర్టు పరిధిలో అమెరికాకు చెందిన ఎగ్జాంబిల్ కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ పాలీఇథలీన్ పరిశ్రమను 1,250 ఎకరాల్లో రూ.83,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. గతవారం ఆ సంస్థ ప్రతినిధులు అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆర్డీవో ప్రభుత్వం సంస్థకు కల్పించే సౌకర్యాలను వివరించారు. మూలపేట పోర్టుకు రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. పోర్టు ఆవశ్యకతను కూడా వివరించారు.



# స్లిమ్ గా కావాలని చూస్తున్నారా? అయితే కొబ్బరినూనె మ్యాజిక్ ట్రై చెయ్యండి!



ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగాను, అందంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకాదు నాజుగ్గా ఉండాలని కూడా కోరుకుంటారు. అటువంటివారు బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు. జిమ్ కు వెళ్లడం, డైట్ ఫాలో అవ్వడం ఇలా ఎన్ని చేసినప్పటికీ మంచి ఫలితం రాదు అటువంటివారు కొబ్బరినూనె మీ శరీరంపైన బరువు తగ్గడం కోసం చేసే మ్యాజిక్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. కొబ్బరినూనెలో ఫుల్ పోషకాలు కొబ్బరి నూనెలో చాలా పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె శరీరానికి కావలసిన ఎన్నో మంచి గుణాలతో సమ్మిళితమై ఉంటుంది. కొబ్బరి నూనెలో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు చాలా ఉంటాయి. ఇవి ఆహారంలో అదనపు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సహజంగా కొబ్బరి నూనె జుట్టు ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగిస్తారు కానీ వంటకు కొబ్బరి నూనెను ఉపయోగించడం ఎంతో మంచిది. బరువు తగ్గాలంటే కొబ్బరి నూనె ఇలా తీసుకోవాలి చాలా ఆరోగ్యకరమైన కొబ్బరి నూనె వినియోగం వల్ల బరువు బాగా తగ్గే అవకాశం ఉంటుంది. కొబ్బరి నూనెను పరగడుపున తీసుకుంటే నెలరోజుల్లో మీ శరీరంలో చాలా మంచి మార్పు వస్తుంది. కొబ్బరినూనె బొద్దు కొవ్వును తగ్గిస్తుందని చెప్తారు.బరువు తగ్గాలనుకునేవారు కొబ్బరినూనెను ఏ విధంగా తీసుకోవాలి అంటే ఖాళీ కడుపుతో ప్రతిరోజు ఒక టీ స్పూన్ కొబ్బరి నూనె తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నూనెతో చర్మం కాంతివంతం కొవ్వు త్వరగా తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ కొబ్బరినూనె కలుపుకుని తాగినా మంచి ప్రయోజనం ఉంటుంది. దీనిని ప్రతిరోజు కచ్చితంగా పాటించటం వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వు నుండి విముక్తి లభిస్తుంది. ఒకే నెలలో మూడు కిలోల వరకు బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరినూనె మన చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.  కొబ్బరినూనె ఇలా తీసుకున్నా లాభమే మనం తినే ఆహారంలో ఉండే చెడు కొవ్వులు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే కొబ్బరి నూనెలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ ఇతర కొవ్వుల కంటే ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇక కొబ్బరి నూనెను తేనెతో కలిపి రోజుకు మూడు నాలుగు సార్లు తీసుకోవడం కూడా ప్రయోజనం ఇస్తుంది.

# తరచూ శుభ్రం చేయకూడని శరీరభాగాలివే!

ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలి. అయితే శుభ్రత పేరుతో పొద్దుకు పది సార్లు స్నానం చేసేవారు ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు వైద్యనిపుణులు. మన శరీరంలో కొన్ని భాగాలను ఎక్కువగా శుభ్రం చేయకూడదని, వాటికి ఎక్కువగా శుభ్రం చేయడం వల్ల అనేక అనారోగ్యసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, ఆయా శరీరభాగాల సెన్సిటివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. మరి ఎటువంటి శరీరభాగాలను ఎక్కువ శుభ్రం చేయకూడదనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ముఖాన్ని పదేపదే కడుగుతున్నారా? చాలామంది ముఖం తెల్లగా ఉండాలని, నిగారింపును సొంతం చేసుకోవాలని పదేపదే ముఖాన్ని సబ్బుతో రుద్దుతూ కడుగుతూ ఉంటారు. ఇలా ముఖాన్ని పదేపదే శుభ్రం చేయడం మంచిది కాదు. రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కుంటే సరిపోతుంది కానీ తరచూ ముఖాన్ని స్క్రబ్ చేయడం వల్ల ధర్మంలో ఉన్న సహజ నూనెలు తొలగిపోయి ముఖం అందవిహీనంగా తయారవుతుంది. కనుక ముఖాన్ని పదేపదే ఎక్కువసార్లు రుద్ది శుభ్రం చేయకండి.“ ఈ శరీర భాగాన్ని ఎక్కువ శుభ్రం చేస్తే జరిగేదిదే ఇక ముక్కు లోపలి భాగాన్ని కూడా మనం ఎక్కువసార్లు శుభ్రం చేయకూడదు. ముక్కు లోపలి భాగంలో గాలిని శుభ్రపరిచే తేమను అందించే ఒక పొర ఉంటుంది. దీనిని ఊరికే ఎక్కువసేపు నీళ్లతో శుభ్రం చేస్తే ఈ పొర దెబ్బతిని, శుభ్ర పరిచే ఫిల్టర్ దెబ్బ తింటుంది. దీనివల్ల గాలిలో ఉన్న దుమ్ము చూడు ఈజీగా లోపలికి వెళుతుంది. ఈ శరీర భాగం విషయంలో జాగ్రత్త ఇక ఎక్కువగా శుభ్రం చేయకూడని శరీర భాగాలలో జననేంద్రియాలు కూడా ఒకటి. ఇవి చాలా సున్నితంగా ఉంటాయి. ఎక్కువసేపు సబ్బుతో రుద్దుతూ, నీళ్లతో తరచూ శుభ్రం చేస్తే దానికి ఉండే పీహెచ్ స్థాయిలు దెబ్బతింటాయి. సాధారణంగా ఒకటి రెండుసార్లు జననేంద్రియాలను శుభ్రం చేసుకోవచ్చు. కానీ పదే పదే సబ్బు రుద్దుతూ జననేంద్రియాలను శుభ్రం చేయడం మంచిది కాదు.ఎక్కువ శుభ్రం చేయకూడని శరీర భాగాలివే చాలామంది పాదాల మధ్య భాగంలోనూ, కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని తరచూ శుభ్రం చేస్తూ ఉంటారు. ఇలా శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎక్కువసేపు నీటితో శుభ్రం చేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది పాదాల మధ్య భాగం కూడా చాలా సున్నితంగా ఉంటుంది. దానిని కూడా ఎక్కువసేపు రుద్దుతూ శుభ్రం చేయకూడదు. ఎక్కువసేపు రుద్దితే మురికి పోతుందని అనుకుంటే అది పొరపాటు. శరీరంలోని భాగాలను వాటి సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే శుభ్రం చేసుకోవాలి.



# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.


# బియ్యం తింటున్నారా? ఇది తెలిస్తే అస్సలే తినరు!




చాలామందికి బియ్యం తినే అలవాటు ఉంటుంది. ఇంట్లో ఎన్ని తినే ఆహార పదార్థాలు ఉన్నప్పటికీ వారి మనసు బియ్యం మీదనే పోతూ ఉంటుంది. అటు ఇటు తిరుగుతూ కాసిన్ని బియ్యాన్ని నోట్లో వేసుకుని తింటూ ఉంటారు. కానీ ఇళ్లల్లో పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదేపదే చెబుతారు. అయితే ఈ విధంగా బియ్యాన్ని తినడం వల్ల ఏం జరుగుతుంది? బియ్యం తినే అలవాటు ఈ లోపంతోనే ఎందుకు మన పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదే పదే చెబుతారు? అసలు వద్దన్నా వాళ్ళు బియ్యం ఎందుకు తింటారు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. చాలామందిలో ఎవరు వద్దన్నా సరే బియ్యం తిని అలవాటు ఉంటుంది. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల, విటమిన్ బి12 శరీరంలో తక్కువగా ఉండడం వల్ల బియ్యాన్ని తినాలని చాలామంది ఫీల్ అవుతూ ఉంటారు  “మజ్జిగన్నంలో పచ్చి ఉల్లిపాయ తింటున్నారా? ఇది తెలుసుకోండి” బియ్యాన్ని నేరుగా తింటే జరిగేదిదే బియ్యంలో మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, థియామిన్, రిబో ఫ్లేవిన్ తో సహా ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే బియ్యాన్ని పచ్చిగా తింటే మాత్రం అది ఏమాత్రం మనకు ఆరోగ్యాన్ని ఇవ్వదు. వండుకోకుండా బియ్యాన్ని నేరుగా తింటే ఎన్నో వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. వండుకోకుండా బియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్య వస్తుంది. బియ్యం తినే వారిలో ఈ అనారోగ్య సమస్యలు కడుపునొప్పితో బాధపడాల్సి వస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల శారీరకంగా అలసట, బలహీనత వంటి సమస్యలు వస్తాయి. బియ్యం లో లెక్టిన్ అనే మూలకం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల ఇది కడుపు ఉబ్బరాన్ని, మలబద్ధకాన్ని, కడుపునొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. బియ్యం ప్రేగు కదలికలలో ఇబ్బందిని కలిగిస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు వస్తాయి.ఉనీజూజీశ్రీ ఎజీతీఎజీ: రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష..! 5 5 నీరసం, రక్త హీనత సమస్యలతో ఇబ్బంది బియ్యం సులభంగా జీర్ణం కాదు కాబట్టి వీటిని తింటే వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం కూడా ఉంది..ఇక వీరు బియ్యం తినడం వల్ల రక్తంలోని తెల్ల రక్త కణాలు చనిపోతాయి. ముఖం పాలిపోతుంది. ఎప్పుడూ నీరసంగా డల్ గా తయారవుతారు. బియ్యం తినేవారిలో ఉత్సాహం లోపిస్తుంది. రక్తహీనత సమస్య వస్తుంది.

# రాత్రిపూట భోజనం చేయకుండా టిఫిన్ తింటున్నారా? ఇది తెలుసుకోండి!

ప్రస్తుత రోజుల్లో భోజనం చేయడాన్ని చాలామంది తగ్గించే స్తున్నారు. బిర్యానీలు అందుబా టులోకి వచ్చిన తర్వాత సమయవే ళలు లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు బిర్యానీలు.. అందులోను మాంసాహార బిర్యానీలు లాంగించేసి అనారోగ్యాలకు గురవుతున్నారు. కొంతమంది సమయం లేదని, మరికొందరు డైటింగ్ అంటూ రాత్రిపూట భోజనం మానేసి టిఫిన్ తింటుంటారు. ఆరోగ్య పరంగా ఇది చాలా క్లిష్టమైన విషయం. దీనివల్ల ప్రయోజనాలేమిటి? నష్టాలేమిటి? అనే విషయాలను తెలుసుకుందాం. భోజనం మానేయడంవల్ల కలిగే లాభాలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది... రాత్రిపూట తినే ఆహారం సాధారణంగా జీర్ణం కాకుండా కొవ్వుగా మారిపోతుంది. అందుకే రాత్రి భోజనం మానేయడం వల్ల కొంతమేర బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరుగైన నిద్ర... రాత్రి భోజనం చేయకుండా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ పనిభారం తగ్గుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది...“ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!” రాత్రిపూట భోజనం మానేయడం వల్ల కలిగే నష్టాలు శక్తి లేకపోవడం... రోజంతా పనిచేసిన తర్వాత శరీరానికి శక్తి అవసరం. రాత్రి భోజనం మానేస్తే శరీరానికి కావాల్సిన శక్తి లభించదు.



దీంతో మరుసటి రోజు ఉదయం నీరసంగా అనిపించవచ్చు. జీర్ణ సమస్యలు... రాత్రిపూట భోజనం మానేస్తే అజీర్తి, ఆమ్లం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పోషకాల లోపం... రాత్రి భోజనంలో అవసరమైన పోషకాలు లభించకపోతే శరీరానికి పోషకాల లోపం ఏర్పడుతుంది. రాత్రిపూట తేలికపాటి టిఫిన్ తీసుకోవడం మంచిది. ఏమేం తినాలి.. ఏమేం తినకూడదంటే ఒక గ్లాస్ పాలు తాగాలి. గుడ్డు తింటే మంచిది. మొక్కజొన్న, ఫ్రూట్ సలాడ్, మొక్కజొన్న రొట్టె లాంటివి తినొచ్చు. కారంగా ఉన్న ఆహారం, ఎక్కువగా నూనె వాడిన ఆహారం, మసాలా ఆహారం, చక్కెర అధికంగా ఉన్న ఆహారం తీసుకోకూడదు. రాత్రి 7.00 గంటల తర్వాత తినడం మంచిది కాదు. తక్కువ పరిమాణంలో తినడంతోపాటు త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. రాత్రిపూట భోజనం చేయడం లేదా మానేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం.




# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్




కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.







# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

## రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్




కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.


# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..




సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు



15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.

# హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్

టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.



# విజయవంతంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం



32 కి.మీ. మేర సాగనున్న ప్రదక్షిణ, 09వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు కదలనున్న రథం

మూడు వేల మందితో పోలీసు బందోబస్తు, ప్రతి 6 కి.మీ.లకు ఒక్కో అధికార బృందం

తొలి పావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టేందుకు 40 కౌంటర్లు, 100 ఇనుప గడ్డర్లు

109 ప్రదేశాల్లో 400 తాత్కాలిక మరుగుదొడ్లు, 120 శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాటు

చీకటి లేకుండా అవసరమైన 32 చోట్ల 200 వాట్స్ సామర్థ్యం కలిగిన 750 విద్యుత్ దీపాలు

అప్పుఘర్ స్నాన ఘట్టం వద్ద 5 బోట్లు, 60 మంది గజ ఈతగాళ్లు, హై పవర్ లైటింగ్

32 చోట్ల వైద్య శిబిరాలు, 18 అంబులెన్సులు, రెండు సూపర్ స్పెషాలిటీ వైద్య బృందాలు

భక్తులను కొండపైకి తీసుకెళ్లేందుకు 50 ఉచిత బస్సులు, క్యూలైన్లలోని భక్తులకు దద్దోజనం, కదంబం

5-6 లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో పలు జాగ్రత్తలు తీసుకున్న అధికారులు

భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి, 1800-4250-0009, 0891-2507225 టోల్ ఫ్రీ నెంబర్లు




విశాఖపట్టణం/సింహాచలం(విజయ సారథి):ఆషాఢ పౌర్ణమి సందర్భంగా చతుర్దశి నాడు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. 09, 10వ తేదీల్లో జరగనున్న క్రతువుకు అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. మూడు వేల మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది. ప్రతీ ఆరు కి.మీ.లకు ఒక బృందం చొప్పున మొత్తం ఆరు అధికార బృందాలను మూడు షిఫ్టులలో కలెక్టర్ నియమించారు. డిప్యూటీ కలెక్టర్ ర్యాంకు అధికారి పర్యవేక్షణలో ఒక్కో బృందంలో ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీసు, వైద్య, విద్యుత్, రెవెన్యూ, జీవీఎంసీ, ఆర్డబి, రవాణా శాఖల అధికారులు, సిబ్బంది ఉంటారు. భక్తులకు ఎలాంటి అవసరమొచ్చినా ఈ బృందాలు తక్షణ సాయం అందిస్తాయి. ఈ మేరకు భక్తుల సౌకర్యార్థం 1800-4250-0009, 0891-2507225 టోల్ ఫ్రీ నెంబర్లను యంత్రాంగం అందుబాటులోకి తీసుకొచ్చింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఏ విధమైన లోపం తలెత్తకుండా మూడు సార్లు సమీక్షలు నిర్వహించింది. మంగళవారం రాష్ట్ర హోం మంత్రి అధ్యక్షతన జరిగిన మూడో సమావేశంలో తుది ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేసింది. 09వ తేదీ ఉదయం 6.00 గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.భక్తుల తాకిడిన ముందుగానే ఊహించి భారీ ఏర్పాట్లు5-6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి 200 మీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 132 తాగునీటి పాయింట్లు, 500 మరుగు దొడ్లు, ఆరు కంట్రోల్ రూమ్లు, 5 చోట్ల పబ్లిక్ అడ్రస్ సిస్టం, 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 18 నెట్ వర్కింగ్ ఆసుపత్రులకు వాటిని అనుసంధానం చేశారు. 18 అంబులెన్సులతో పాటు, యాంటీ వేనమ్ వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచుతున్నారు. 109 ప్రదేశాల్లో 400 తాత్కాలిక మరుగుదొడ్లు, 120 శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టాయిలెట్ వద్ద పారిశుధ్య కార్మికుడు, సూపర్ వైజర్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 32 రద్దీ ప్రదేశాల్లో 200 వాట్స్ సామర్థ్యం కలిగిన 750 ఎల్.ఈ.డి. దీపాలు అమర్చారు. ప్రతికూల ప్రాంతాల్లో సీసీటీవీలు పెట్టి.. వాటిని తొలపావంచా వద్ద ఏర్పాటు చేసే ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ కు లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అనుసంధానం చేస్తారు.అప్పుఘర్ వద్ద 5 బోట్లను, 60 మంది గజ ఈతగాళ్లను, హైమాస్ లైట్లను పెడుతున్నారు. దుస్తులు మార్చుకునేందుకు వీలుగా వసతి కల్పిస్తున్నారు. ప్రమాద నివారలో భాగంగా జోడుగుళ్లపాలెం వద్ద సముద్ర స్నానాలకు అనుమతించటం లేదు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టారు. 9 జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. ముందు జాగ్రత్త చర్యగా 09, 10వ తేదీల్లో మద్యం షాపులను మూసివేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం 50 ఉచిత బస్సు సర్వీసులను నడుపుతున్నాన్నారు. అదనంగా మరొక 20 బస్సులు రిజర్వ్ ఉంచుతున్నారు. స్వామివారి కొండపై అగ్నిమాపక యంత్రం, ఫైర్ నియంత్రిక పరికరాలతో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు. 5 ప్రధాన కూడళ్లలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో హైమాస్ లైట్లను అమర్చుతున్నారు. 5 ప్రదేశాల్లో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ను ఏర్పాటు చేస్తున్నారు.భక్తుల విశ్రాంతి కోసం ప్రత్యేక ప్రాంతాల్లో వసతులుఏరహదారిలో ఉండే పాఠశాలలు, కళ్యాణ మండపాల్లో మొత్తం 14 చోట్ల విశ్రాంతి ప్రాంతాలను గుర్తించారు. కుర్చీలు, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించారు. చెట్ల కొమ్మలను తొలగించి, విద్యుత్ తీగలు వేలాడకుండా చర్యలు చేపట్టారు. టాయిలెట్లకు నీరు సరఫరా చేసేందుకు గాను 50 ట్యాంకులను సిద్ధం చేశారు. అడవివరం నుంచి ఫైనాపిల్ కాలనీ వరకు ఉండే ప్రాంతవాసుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ రోజు మధ్యాహ్నం 2.00 గంటల వరకు తొలిపావంచాకు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. 13 ప్రాంతాల్లో పార్కింగు సదుపాయం కల్పిస్తున్నారు. గత ఏడాది స్వామివారిని 88వేల మంది దర్శించుకోగా, ఈ ఏడాది ఆ సంఖ్య లక్ష దాటొచ్చనే అంచనా మేరకు పటిష్టంగా అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. వేచి ఉండే భక్తులకు తాగునీరు, దద్దోజనం, కదంబం అందించేందుకు చర్యలు తీసుకున్నారు. తొలి పావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టేందుకు 40 కౌంటర్లు, 100 ఇనుప గడ్డర్లు ఏర్పాటు చేశారు. న్యూటోల్ గేట్ వద్ద అదనంగా 40 కౌంటర్లు పెట్టేందుకు దేవస్థానం అధికారులు చర్యలు తీసుకున్నారు. 09వ తేదీ ఉదయం 6.00 గంటల నుంచి 10వ తేదీ ఉదయం 06.00 గంటల వరకు వివిధ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయి. జాతీయ రహదారి నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లిస్తారు.09వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు కదలనున్న ప్రచార రథం09వ తేదీ మధ్యాహ్నం సింహాచలం కొండ దిగువన తొలిపావంచా వద్ద నుంచి అప్పన్నస్వామి నమూనా విగ్రహంతో పుష్పరథం ప్రారంభమవుతుంది. రథాన్ని ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు జెండా ఊపి ప్రారంభిస్తారు. రథం వెంట లక్షలాది మంది భక్త జనం గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుడతారు. తొలిపావంచా నుంచి మొదలయ్యే ప్రదక్షిణ పాత అడివివరం మీదుగా పైనాపిల్ కాలనీ, ముడసర్లోవ, హనుమంతవాక, విశాలాక్షినగర్, జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్, ఎంవీపీ కాలనీ, వెంకోజీపాలెం, ఇసుకతోట, హెచ్బీ కాలనీ, సీతమ్మధార, అల్లూరి విగ్రహం, బాలయ్య శాస్త్రి లేఅవుట్, పోర్టు స్టేడియం, కంచరపాలెం, మాధవధార, మురళీ నగర్, ఎన్ఏడీ కూడలి, గోపాలపట్నం బంకు, ప్రహ్లాదపురం, పాత గోశాల కూడలి మీదుగా తిరిగి తొలిపావంచా వద్దకు చేరుకోవడంతో 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ పూర్తవుతుంది. ఆ రెండు రోజులూ ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. సుగంధ ద్రవ్యాలు మిళితం చేసి సిద్ధం చేసిన మూడు మణుగుల (సుమారు 125కిలోలు) శ్రీగంధాన్ని స్వామికి సమర్పణ చేస్తారు. 32 కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేయలేని భక్తుల కోసం ఆలయ ప్రదక్షిణకు అవకాశం కల్పిస్తారు. వేకువ జామున 3 గంటల నుంచి ఆలయ వెలుపల నుంచి భక్తులను ప్రదక్షిణకు అనుమతిస్తారు. ఉత్తర గోపురం, దక్షిణ గోపురం వద్ద ర్యాంపులు ఏర్పాటు చేశారు. 10వ తేదీ వేకువజాము ఉదయం 5.00 గంటల నుంచి దర్శనాలు కొనసాగుతాయి.

## ఉర్దూ కాలోగ్రఫీ టెస్టు విజేతలకు బహుమతులు ప్రధానం




కర్నూలు(విజయ సారథి):ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని ఉర్దూ అకాడమీ కార్యాలయంలో విద్యార్థులకు ఉర్దూ కాలోగ్రఫీ టెస్టు నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, 8,9,10వ తరగతి విద్యార్థులు మొత్తం 82 మంది ఈ టెస్టులో పాల్గొన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సూరి మన్సూర్ అలీ ఖాన్ నగదు బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.1000, రూ.500, రూ.300లు నగదు బహుమతి అందించారు. జూనియర్ విభాగంలో విజయం సాధించిన విద్యార్థులకు రూ.800, రూ.400, రూ.300లు అందజేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డీ ఫరూఖ్ నేతృత్వంలో ఈ టెస్టు ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం జరిగిందని మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. తమ ప్రభుత్వం ఉర్దూ భాషను ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం డీఎండబ్లూఓ సబియా పర్వీన్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ మహమ్మద్ పీర్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శల పేరిట జగన్ అరాచకం

ఏడాది కాలంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి

తుని పర్యటనలో మంత్రి కొలుసు పార్థసారథి

కాకినాడ,జూలై8: పరామర్శల పేరిట వైఎస్ జగన్ అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఇంటింటికీ తెదేపా, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే అంశంపై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్యుత్తు, కాలువలు, ఉచిత గ్యాస్‌కి సంబంధించి పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చేసిన తప్పులు, పాపాలుకే వైకాపా నాయకులు భయపడుతున్నారన్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా కొనసాగించండి

తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పి. తిక్కారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు



.కర్నూలు(విజయ సారథి):తెలుగుదేశం, బి.జె.పి, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన సంవత్సర కాలంగా ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వారికి తెలియజెప్పేందుకు గాను ఈ నెల 2వ తేదీన నుండి జిల్లాలోని అన్ని నియోజకవర్గములలో యం.యల్.ఎ.లు, ఇన్చార్జీలు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు ఇంటింటికి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుంటున్నారని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా నిర్వహించాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రిల వారితో మాట్లాడుతూ వై.యస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అరాచక శక్తులను ఉసిగొల్పి, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు మోదలు పెట్టారనీ, ప్రస్తుతం జరుగుతున్న సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ఇంటింటికి కార్యక్రమంలో వారి అరాచకాలను ప్రజలకు తెలియజెప్పాలనీ గత ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికే 80% పూర్తిగా అమలు చేయడం జరిగిందనీ మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేయనున్నామనీ, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలనీ, ఈ కార్యక్రమంలో పార్టీ క్యాడర్ మొత్తం కూడా పాల్గొనాలనీ సూచించారు.రుద్రవరంలో మొక్కలునాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి కోడుమూరు నియోజకవర్గం కర్నూలు రూరల్ మండలం పరిధిలోని రుద్రవరం గ్రామంలో ఈ రోజు జరిగిన మొక్కలునాటే కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి స్థానిక శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి జిల్లా కలెక్ట గారితోపాటు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు మొక్కలునాటే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పిలుపునివ్వడం జరిగిందనీ. వారి ఆదేశాల మేరకు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందనీ వివరించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారిని కలిసిన బి.జె.పి. జనసేన పార్టీల నాయకులు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ, బి.జె.పి. జనసేన పార్టీల కూటమి నాయకులు ఈరోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు కలుసుకొని ప్రభుత్వపరమై, నామినేటెడ్ పదవులలో వారికి స్థానం కల్పించవలసినదిగా సూచించగా వారి సూచనలను పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకొని వెళ్లి తగిన విధంగా పదవులు పొందేలా చూస్తామనీ వారికి వివరించారు. ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు శ్రీ సురేష్ గారు, పిపివి సుబ్బయ్య గారు, అలాగే బి.జె.పి. అధ్యక్షులు రామస్వామి గార్లు ఉన్నారు.



## వేలంక గ్రామంలోసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేటఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కిర్లంపూడి(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన సుపరిపాలన లోతొలి అడుగు కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయనపాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేసన్తా రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిసన్తా ప్రజలతో మాట్లాడారు.అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీలా తమది పరదాల పాలన కాదని, ప్రజాపాలన అని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఒకేసారి 67 లక్షల మందికి 13 వేలు తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు...ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు..గతంలో ఇంటిలో చదువుకున్న వారికి ఒక్కరికే నగదు ఇవ్వడం జరిగిందని కానీ కూటమి ప్రభుత్వం లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు...జగ్గంపేట నియోజవర్గలో విద్య, వైద్యం, ఉపాధి, నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని , వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు... ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, కుర్ల చినబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, బో దిరెడ్ల సుబ్బారావు, సర్పంచ్ రాయుడు బాబురావు, ఇంటి చెల్లబాబు, బేతాళ బాబ్జి, గండే రామలక్ష్మణమూర్తి, గండే వివి సత్యనారాయణ, గండే రాయుడు, ఎరికిరెడ్డి రాజబాబు, ఇరికిరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేపై ఇంత నీచంగా మాటలా?

వైకాపా నేత ప్రసన్న తీరుపై మంత్రి సవిత ఆగ్రహం

అమరావతి,జూలై8 : భారతదేశ మహిళలను ఇతర దేశాలలో కూడా గౌరవిస్తారు అని కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి సవిత సవిత తెలిపారు. కానీ, మహిళా రైతులు అమరావతి నుంచి తిరుపతికి పాదయాత్రగా వెళ్లినప్పుడు ఎలా అసభ్యకరంగా మాట్లాడారో అందరికీ తెలుసు అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి తల్లిని, చెల్లిని ఎలా అవమానించారో అందరికీ తెలుసు.. ఎంతో రాజకీయ చరిత్ర కలిగిన ప్రసన్న కుమార్ రెడ్డి కుటుంబానికి చెందిన ప్రశాంతి రెడ్డిని ఇంత అసభ్యకరంగా మాట్లాడం చాలా బాధాకరం అన్నారు. చెల్లెలితో సమానురాలైన ప్రశాంతి రెడ్డిని ఎలా విమర్శించాడని మంత్రి సవిత ప్రశ్నించారు.

# పేదరిక నిర్మూలనే.. రాష్ట్ర ప్రభుత్వ ద్యేయం..!

## జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవిత

## 10న జిల్లా వ్యాప్తంగా పేరెంట్ కమిటీ మీట్స్ ను విజయవంతం చేయాలి

## :జిల్లా కలెక్టర్



కడప(విజయ సారథి):సమాజంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించిందని, సూపరిపాలంలో భాగంగా ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోందని ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగ నష్టాలను పూడ్చుకుంటూ, ఉద్యోగులకు జీతాలు అందిస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా తుడిచి పెట్టే లక్ష్యంతో.. పి4 కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ నష్టాలను పూడ్చుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పథకాల అమలు విషయంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై దాదాపు అన్నింటినీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో అన్ని రకాల ఇరిగేషన్ కాల్వల పనులను, గ్రామీణ రోడ్లు, కాంపౌండ్ వాల్స్, స్మశానాల ప్రహరీలు వంటి నిర్మాణాలను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. అధిక మొత్తంలో మెటీరియల్ కాంపోనెంట్స్ ను వినియోగిస్తూ అన్ని రకాల ప్రాధాన్యత పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రత్యేకించి అన్ని మండలాల్లో మినీ గోకులం షెడ్లతో పాటు, ఆయా గ్రామాల్లో రైతుల డిమాండ్ ను బట్టి.. చిన్న చిన్న జీవాల షెడ్లను కూడా ఎన్ఆర్ఈజీఎస్ పనుల ద్వారా చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే వాటర్ షెడ్ల నిర్మాణము కోసం ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి బ్యాంకర్ల సహకారం చక్కగా అందుతోందని, డిఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని గ్రూపులకు వారి లావాదేవీల స్థితిని బట్టి అత్యధికంగా బ్యాంకు లింకేజీ రుణాలు, వ్యక్తిగత రుణాలు అందజేయడం జరుగుతోందనన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ను వాడి, విద్యుత్ బిల్లుల ఖర్చును తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం అన్నారు. జిల్లాలోని గండికోట ప్రధాన రిజర్వాయర్ లో 37.99 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఆగస్టు చివరి నాటికి దాదాపు 44 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందని.. రానున్న రబీ సీజన్ కు కూడా సరిపడా సాగునీరు, తాగునీటికి ఎలాంటి కొరత లేదన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ సిస్టమ్ ద్వారా.. ఎఫ్పిఓ ల ద్వారా సరఫరా చేయడానికి, ఉచితంగా వేరుశెనగ, ఆముదం విత్తనాల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే.. అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్ని రకాలైన ఫెర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రైతు ఖచ్చితంగా ఈ–కేవైసి చేయిచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ–కేవైసి నమోదు చేసుకున్న రైతులకే.. అన్ని రకాల రైతు పథకాల లబ్దితో పాటు, సబ్సిడీ, భీమా సదుపాయాలు అందుతాయన్నారు. రైతుల బ్యాంకు ఖాతాలను యాక్టివ్ లో ఉండేలా చెక్ చేసుకోవాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా.. రైతులకు అద్భుతమైన ఉపాధి అవకాశాలను అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అధిక శాతం సబ్సిడీతో.. ఆన్ లిమిటెడ్ ఋణసాయాన్ని అందివ్వడం జరుగుతోందనే విషయాన్ని.. గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పశుదాన 50 కేజీల బస్తా ధర రూ. 1110 వుండగా 50% సబ్సిడీ తో రూ.550 లకే అందిస్తున్నామన్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా నియోజకవర్గానికి 2 అంబులెన్స్ నిర్వహణలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఎక్కువగా 90% నుండి 100% రాయితీతో 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి వున్న ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే.. ఫిషరీస్ శాఖను జిల్లాలో మరింత పటిష్టం చేసేలా చర్యలను చేపడుతున్నామన్నారు.జిల్లాలో 6 ప్రధాన మేజర్ రిజర్వాయర్లలో 90% పైగా నీరు నిల్వ ఉందని.. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సాగు తోపాటు, పలు గ్రామాలకు, పట్టణాలకుఈ వేసవిలో ఎలాంటి తాగు నీటిని ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించి.. చేపట్టిన భూసేకరణ పనులు, అవార్డు రిలీజ్ వంటి ప్రక్రియలు ప్రణాళిక ప్రకారం, ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం జరుగుతోందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఎంజిఎన్ఆర్ఈ జిఎస్ నిధుల ద్వారా జిల్లాలో చేపడుతున్న 1341 పనులకు సంబంధించి రూ. 117.12 కోట్లతో చేపట్టిన పనులు 51.92% మేరా పూర్తయ్యాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో 12 పనులకు సంబంధించి రూ. 130.19 కోట్లతో వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. గ్రామీణ నీటిసరఫరా శాఖ నుండి చేపట్టిన జల్ జీవం మిషన్ ప్రాజెక్టు పనులు 100% పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా.. చర్యలు చేపడుతున్నాం అన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి.. పెండింగ్ లోవున్న అన్ని రకాల అంశాలను ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ విచారణ పూర్తి చేసిన తర్వాతే.. చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ నెల 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని పాఠశాలల్లో అత్యంత ప్రాధాన్యతతో పేరెంట్ కమిటీ మీట్స్ నిర్వహిస్తున్నట్లు.. ఈ కార్యక్రమాన్ని సంబందిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పేరెంట్స్ ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షించడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా నిర్మించే గోకులం భవనాలు, ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా నిర్మించే గృహాలకు సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తే పథకం అమలు సమర్థవంతంగా అమలు అవుతుందన్నారు. అలాగే అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో నిరుపయోగంగా, లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా.. నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ గృహాలు, టిడ్కో గృహ సముదాయాలను అవసరం ఉన్న లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని.. మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ కడప కార్పోరేషన్ పరిధిలోని రైతులకు మినీ గోకులల నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, వాటి వల్ల ఒనగూరే లబ్దిపై సంబందిత శాఖల అధికారులు సచివాలయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించక పోవడంతో ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలకు వందల కొద్దీ అర్జీలు అందుతున్నాయన్నారు. ఎన్టిఆర్ హౌసింగ్ పథకానికి సంబంధించి ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు.మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో సీజన్ల వారీగా పండిస్తున్న పంటలపై తెగుళ్ల నివారణ, ఎరువుల వాడకం సాగుబడి యాజమాన్యంపై రైతుల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆ దిశగా వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని మంత్రికి తెలియజేసారు. రైతులకు ఎంత మేలు చేసినా తక్కువే అని వారికి లాభాలు చేకూర్చేందుకు ఉన్న ప్రతి అవకాశాన్ని జిల్లా రైతులకు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. సదరం ఎంట్రీలు ఆన్ లైన్ లో.మూడు సార్లు చేస్తే. తర్వాత ఎంట్రీలు చేయడానికి సైట్ లో అవకాశం లేదని.. ఈ ఈ సాంకేతిక సమస్యని పరిశీలించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పౌర సరఫరాల శాఖలో జిల్లాలో చాలావరకు లబ్ధిదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, సబ్సిడీ గ్యాస్, రేషన్ సరుకుల పంపిలోను, అలాగే రేషన్ కార్డులు పొందడంలోను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మంత్రిగారు ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి



చంద్రగిరి(విజయ సారథి):చంద్రగిరి నియోజకవర్గం చెందిన శెట్టిపల్లి ఉమ్మడి పంచాయతీలులో రణధీరపురం 16వ లైన్ వద్ద ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలా విగ్రహం వద్ద 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వైయస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అక్కడకు విచ్చేసినటువంటి కార్యకర్తలు ప్రజలు ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలమంద మునికృష్ణ బీసీ సెల్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్. జి. శివ శంకర్ రాజు డివిజన్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు.పి.నారాయణ రెడ్డి,ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి న్యూ మంగళం.పీఎం.లక్ష్మినారాయణ గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు, మల్లె మొగ్గల ఉపసర్పంచ్ రణధీరపురం,బైరెడ్డి రమేష్ మంగళం ఉపసర్పంచ్ ,ఎస్ రజాక్ వైఎస్ఆర్సిపి రణధీరపురం అధ్యక్షులు ,ఎస్ మహమ్మద్ ఖాసిం సప్తగిరి కాలనీ అధ్యక్షులు,మొదలియార్ రమేష్ తిరుమల నగర్ అధ్యక్షులు ,సుధా యాదవ్ చంద్రగిరి నియోజకవర్గ పబ్లిసిటీ సెల్ అధ్యక్షుడు ,పి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి మంగల,అధ్యక్షులు ,రాంబాబు మంగళం సర్పంచ్,శ్రావణ్ ఎంపిటిసి తిరుమల నగర్,సతీష్ వార్డ్ మెంబర్, సిద్దయ్య మండల వైఎస్ఆర్సిపి ఎస్పీ అధ్యక్షులు ,జి బాబు వార్డు సభ్యుడు మంగళం,మురళి భాస్కర్,దయాకర్ వైఎస్ఆర్సిపి యువత కార్యదర్శి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## జన హృదయనేత డా" వైఎస్ రాజశేఖర రెడ్డి

### మాజీ ఎమ్మెల్సీ, యం సుధాకర బాబు.

కర్నూలు(విజయ సారథి):జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు . డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని దేశం గర్వించదగ్గ నాయకుడిగా స్వచ్ఛమైన పాలన ప్రజలకు అందించారని అలాగే కాంగ్రెస్ అధిష్ఠానం రాజశేఖర రెడ్డి గారికి పూర్తి స్వేచ్ఛ నిచ్చిందని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎక్కడా అమలు చేయని పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన ఎప్పటికీ కాంగ్రెస్ వాది అని, వితంతు, వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లను రెండు వందల నుంచి రెండువేల రూపాయలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలిచిందని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోని ముఖ్య మంత్రులకు ఆదర్శంగా నిలిచారని సుధాకర్ బాబు గారు పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 76 వ జయంతి కార్యక్రమంలో కార్యకర్తల సమావేశంలో పై విధంగా ఆయన సేవలను కొనియాడారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి చిత్రపటమునకు మరియు స్టేట్ బ్యాంకు సర్కిల్ నందులి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి కాంక్ష విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఖాద్రీ భాష, కో ఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు,ఐఎన్ టియుసి యన్ సుంకన్న, సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు కే వెంకట రెడ్డి, బివి సుబ్రహ్మణ్యం, జి వెంకట స్వామి, దబ్బు సత్యరాజు, షేక్ మాలిక్ భాష, అబ్దుల్ హై, రంగస్వామి, కేశవరెడ్డి, ఐఎన్టియుసి కిషోర్, జేమ్స్, ఆనందం మొదలగు వారు పాల్గొన్నారు.



## జులై 10 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ డే పనులను సమీక్షించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం(విజయ సారథి):జులై పదో తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ డే పనులను మంగళవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర్ ప్రసాద్ జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా, మండల విద్యాశాఖ అధికారులతో మంగళవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాట్లు గురించి, అతిథుల ఆహ్వానం, సాక్షి నమోదు, మొక్కలు పాఠశాలలకు చేరయా లేదా? అనే విషయాలను అడిగి తెలుసు కొన్నారు. ప్రోటోకాల్ ప్రకారము అన్ని కార్యక్రమాలు అమలు చేయవలసిందిగా తెలియజేశారు. టాయిలెట్స్ శుభ్రంగా ఉండేటట్లు మరియు మధ్యాహ్న భోజనం అందరికీ అందేటట్లు ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. ముఖ్యంగా ఎస్సార్వికెఎం కిట్స్ అందరికీ అందేటట్లు, యూనిఫామ్స్ అందరూ వేసుకునేటట్లు మరియు తల్లికి వందనం రానివారు అప్లై చేయడానికి వీలుగా ఏర్పాటు చేసుకొని, వెరిఫై చేయించి, రిలీజ్ చేసేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ హెల్త్ చెకప్స్ పూర్తయ్యేటట్లు, ప్రతీ విద్యార్థికి హెచ్పిసి కార్డ్స్ పూర్తి వివరాలతో అందేటట్లు చూడవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులు అందరికీ సూచనలు జారీ చేయడం జరిగింది.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com